

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు ఆవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 32 • పేజీలు : 8 • శనివారం 2 నవంబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur| Ongole| Nellore Tirupati


## శాంతిభద్రతల విషయంలో రాజీపడం

- మాది మంచి ప్రభుత్వమే..కానీ మెతక కాదు
- ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ఊరుకునేది లేదు
- వైకాపా తీరును మా ప్రభుత్వం సహించే ప్రసక్తి లేదు..
- షర్మిల రక్షణ కోరితే తప్పకుండా అండగా ఉంటాం
- ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ పోతాం..
- ఉచిత దీపం పథకం ప్రారంభించిన పవన్



**ఏలూరు,నవంబరు 1 (ఆంధ్రపత్రిక):** గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు సరిగా అమలు చేయలేదు.. కుటమి ప్రభు త్వం సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేసి చూపుతోందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. దీపం పథకం కింద ఏడాదికి 2,684 కోట్లు, ఐదేళ్లకు 13,425 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. దీపం ఉచిత సిలిండర్లు కోటి ఎనిమిది లక్షల మందికి ఇవ్వబోతున్నామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఏలూరు జిల్లా మిగతా 7లో





# ఈదుపురంలో 'దీపం' వెలుగులు

### గ్యాస్ స్టవ్ వెలిగించి..టీ పెట్టిన సిఎం చంద్రబాబు నాయుడు

**శ్రీకాకుళం,నవంబరు 1 (ఆంధ్రపత్రిక):** ఉచితంగా ఇసుక ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం అని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ఇసుక విషయంలో అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్టు కింద అరెస్టు చేస్తామని కూడా హెచ్చరించారు.. మా హయాంలో నాసిరకం మద్యం ఉండదు. బెల్టు షాపులు ఉండవు. బెల్టు షాపులు పెడితే బెల్టు తీస్తానని కూడా హెచ్చరించారు. కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన ప్రజల కోసం అనునిత్యం కష్టడతాం అని అన్నారు. మహిళలు అన్ని వేళలా ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి మిగతా 7లో

- ఉచితంగా ఇసుక ఇస్తున్న ఎన్డీయే ప్రభుత్వం
- నాసిరకం మద్యం అమ్మితే చర్యలు తప్పవు
- మహిళలకు ఉచిత దీపంతో మేలు చేయాలన్న సంకల్పం
- డబ్బులు కట్టకుండానే సిలిండర్ ఇచ్చేలా ఆలోచన చేస్తున్నాం
- అమరావతిని పట్టాలకు ఎక్కించాం..విశాఖను ఆర్థిక రాజధాని చేస్తాం
- గ్యాస్ సిలిండర్‌కు మీరు కట్టిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ అయ్యేలా చూస్తాం..
- దీపం పథకం కింద సిలిండర్ ఇచ్చి మహిళల కష్టాలు తీర్చా..
- ఆర్థిక సమస్యలు ఉన్నా పథకాలు అమలు చేస్తున్నాం..
- ఉచిత దీపం పతకం ప్రారంభించిన సిఎం చంద్రబాబు నాయుడు

## తగ్గనున్న రెపో రేటు?



**న్యూఢిల్లీ, నవంబరు 1 :** భారతదేశ ఆర్థిక వృద్ధిని పెంచేందుకు డిసెంబర్ మాసంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తన కీలక పాలసీ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. మొత్తంగా 25 బేసిస్ పాయింట్స్ తగ్గించి 6.25 శాతానికి చేరుకుంటుంది. ఇకపోతే, సెప్టెంబర్‌లో ద్రవ్యోల్బణం 5.49 మిగతా 7లో

## జీఎస్టీ వసూళ్లు..

- అక్టోబర్ నెలలో రూ.1.87 లక్షల కోట్లు వసూలు



**న్యూఢిల్లీ, నవంబరు 1 :** దేశంలో వస్తు,సేవల పన్ను వసూళ్లు మరోసారి గణనీయ స్థాయిలో నమోదయ్యాయి. అక్టోబర్ నెలలో రూ.1.87 లక్షల కోట్లు మిగతా 7లో

## గాజాలో 95 మంది మృతి

- కొనసాగుతున్న ఇజ్రాయిల్ దాడులు..



**బీరుట్,నవంబరు 1 :** లెబనాన్, గాజాలపై ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతున్నాయి. గురువారం గాజా వ్యాప్తంగా జరిపిన దాడిలో సుమారు 95 మంది మరణించారు. గాజా వైద్య సంరక్షణా వ్యవస్థను నాశనం చేయడానికి ఒక సంఘటిత విధానాన్ని మిగతా 7లో



## తిరుమలకు 'భక్తుల' తాకిడి

- తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ
- శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటల సమయం
- టీబీసీ కౌంటర్ వరకు భక్తుల క్యూలైన్...
- నిన్న శ్రీవారిని దర్శించుకున్న 63,987 మంది భక్తులు

**తిరుమల, నవంబరు 1 (ఆంధ్రపత్రిక):** ఏడు కొండలస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టీబీసీ గెస్ట్‌హౌస్ వరకు భక్తులు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో మిగతా 7లో

## ఉచిత బస్సు ప్రయాణం..



- ఉచిత బస్సు ప్రయాణంపై కీలక ప్రకటన
- సంక్రాంతి లోపల మహిళలకు బస్సుల్లో ఫ్రీ ప్రయాణం
- ఏపీలో మహిళలకు గుడ్‌న్యూస్..

7లో



## ఢిల్లీలో భారీగా పెరిగిన వాయుకాలుష్యం

- 442కు పెరిగిన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ - దీపావళి తర్వాత మరింత పెరిగిన వాయు కాలుష్యం - దేశంలో అత్యంత కాలుష్య నగరాల్లో 4వ స్థానంలో ఢిల్లీ

**న్యూఢిల్లీ,నవంబరు 1 :** దేశవ్యాప్తంగా దీపావళి పండుగను అక్టోబర్ 31న ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇదే సమయంలో అనేక ప్రాంతాల్లో ప్రజలు బాణాసంచాను పెద్ద ఎత్తున పేల్చారు. దీంతో అనేక చోట్ల వాయు కాలుష్యం మరింత పెరిగింది. ప్రధానంగా మిగతా 7లో

## ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం



- ఎపిలో ఉద్యోగుల అవినీతి, అక్రమాలపై ఫిర్యాదు చేసేవారి రక్షణకు చర్యలు
- నోడల్ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**అమరావతి, నవంబరు 1 (ఆంధ్రపత్రిక):** ఏపీలో ఉద్యోగుల అవినీతి, అక్రమాలపై ఫిర్యాదులు చేసేవారికి రక్షణ మిగతా 7లో

## పెరిగిన సిలిండర్ల ధరలు

- కమర్షియల్ సిలిండర్ల ధరలు పెంపు
- వరుసగా నాలుగోసారి పెరిగిన గ్యాస్ ధరలు
- సవరించిన రేటు నేటి నుంచి అమల్లోకి..
- ప్రకటించిన చమురు మార్కెటింగ్ కంపెనీలు



**అమరావతి,నవంబరు 1 (ఆంధ్రపత్రిక):** చమురు మార్కెటింగ్ కంపెనీలు ఎల్‌పీజీ గ్యాస్ ధరలు పెంచుతున్నట్లు ప్రకటించాయి.పలు మిగతా 7లో

## ఎపికి రైల్వేశాఖ శుభవార్త



- వైజాగ్ టు విజయవాడ..16 జన్‌సాధారణ్ ప్రత్యేక రైళ్లు..
- ప్రయాణికుల రద్దీ దృష్ట్యా అందుబాటులోకి ప్రత్యేక రైళ్లు
- ఈరోజే అందుబాటులోకి వచ్చిన ప్రత్యేక రైళ్లు సర్వీసులు
- పండుగ సీజన్ వస్తే ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

**అమరావతి, నవంబరు 1 (ఆంధ్రపత్రిక):** పండుగ సీజన్‌తో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా రైల్వే అధికారులు ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. విశాఖ- విజయవాడ మధ్య 16 జన్ సాధారణ్ (అన్ రిజర్వుడ్) రైళ్లను నడుపుతున్నారు.నవంబర్ 1 నుంచి ఈ మిగతా 7లో



## సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..

- త్వరలో రెడ్‌బుక్ మూడో చాప్టర్
- చట్టాన్ని ఉల్లంఘించిన వారికి సినిమా చూపిస్తాం
- రెడ్ బుక్‌కు జగన్ భయపడుతున్నారు..
- ఐటీశాఖ మంత్రి లోకేష్

**అమరావతి, నవంబరు 1 (ఆంధ్రపత్రిక):** రెడ్ బుక్ మూడో చాప్టర్‌ను కూడా తెరుస్తామని ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి మిగతా 7లో

## ఎపి హైకోర్టు సంచలన వ్యాఖ్యలు..



- ఆడపిల్లలు జీవితాంతం పేరెంట్స్ కుటుంబంలో భాగమే..
- కుటుంబంలో కుమార్తె స్థానాన్ని పెళ్లి అంతం చేయలేదు..
- కుమారులను,కుమార్తెలను వేర్వేరుగా పరిగణించడం సరికాదు
- కారుణ్య నియామకాలకు సంబంధించిన కేసుపై విచారణ...

**అమరావతి, నవంబరు 1 (ఆంధ్రపత్రిక):** సాధారణంగా ఆడపిల్లలు పుట్టినప్పటి నుంచి తల్లిదండ్రుల పెరుగుతుతారు. పెద్దయ్యాక పెళ్లి చేసుకొని భర్త వద్ద కాపురం చేస్తుంటారు. దీంతో కొందరూ తల్లిదండ్రులు ఆడపిల్లలకు తల్లిదండ్రులు భాగం ఇవ్వకుండా మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# భావి పౌరులు ఎటు?

'కొంతమంది కుర్రవాళ్ళు పుట్టుకతో వృద్ధులు –పేర్లకీ పకీర్లకీ పుకార్లకీ నిబద్ధులు" అన్నాడు మహాకవి శ్రీశ్రీ. ఈ పంక్తులకు ఫక్తు ప్రతిబింబంగా వుంది నేటి సమాజం. మరీ కొన్నాళ్ల నుంచి... పిల్లలపై వస్తున్న వార్తా కథనాలు వినలేకపోతున్నాం. ముక్కుపచ్చలారని పిల్లలపై లైంగిక వేధింపులు అనే మాటలు సామాజిక రాక్షసత్వానికి, జవజీవాలు చచ్చిన మానవ నాగ`రిక సంస్కారానికి అద్దం పడుతున్నాయి. ఇక పిల్లల హక్కులు అన్న మాట అటకెక్కి చాలా రోజులైంది. దేశంలో అక్షరాస్యత పెరుగుతున్నంతగా జ్ఞానం ప్రసరించడం లేదు, సంస్కారం ప్రవహించడం లేదు. కొత్త సమాచార సాంకేతికత పుణ్యంగా, పదేళ్లకే చూడకూడని దృశ్యాలు, వినకూడని, అనకూడని మాటలు చిన్నారులకు చేరిపోతున్నాయి. ఎక్కిరిస్తున్న పేదరికం మా టున కూలిపనులు తప్పని స్థితిలోనే పిల్లలు ఎందరో ఉన్నారు. కరెంటు వెలుగుల మధ్య కూ డా బాల్యం చీకటైపోతున్నకటికి కష్టాల పర్వం యదేచ్ఛగా సాగుతునే వుంది. లోపాలు ఎక్కడు న్నాయని తరచి చూస్తే? అవి ఇంటి నుంచి మొదలై బడిలో పెరిగి సమాజంలో విస్తృత వికృత రూపాన్ని దాలుస్తున్నాయని అర్థం చేసుకోవాలి. పెంపకం ప్రథమ లోపం, పాఠశాలల వాతా వరణం రెండో లోపం, చుట్టూ వున్న సమాజం ఆ పై లోపం, ప్రభుత్వాలది పై ఎత్తు లోపం. మొత్తంగా పర్యవేక్షణ శూన్యం. గారాబం మాటున కొందరు, హాస్టల్ల మధ్య స్వేచ్ఛా జీవనంతో మరికొందరు, విద్యతో పాటు బుద్ధులు చెప్పే ఉపాధ్యాయుల లేమితో ఇంకొందరు చిన్నారులు ఆ యా స్థాయిల్లో చెడిపోతున్నారని మానసిక శాస్త్రవేత్తలు చేస్తున్న వ్యాఖ్యలను మనం కొట్టి పారెయ్యలేం. గణనీయంగా పెరుగుతున్న పేద-పెద్దల వ్యత్యాసం మధ్య బాలకార్మికులు లేని సమాజం ఊహించగలమా? అనే సందేహం మరింత పెరుగుతోంది. పిల్లలను ఆటలకు పాటలకు దూరం చేస్తూ, పోటీని పెంచుతూ, అభ్యాసం పేరుతో పగలు రాత్రులుతోముతూ వున్న విద్యా వ్యవస్థలో మార్పులు రావాలి. గురుశిష్య బంధాలలో పవిత్రత దూరమై చాన్నాళ్ల యింది. గురుశిష్యుల మధ్య ప్రేమపెళ్లిళ్లు మొదలై కూడా చాలా కాలమైంది. గురువులను శిష్యులు, శిష్యులను గురువు చూసే చూపులు మారి ఎన్నో ఏళ్లైంది. మారుతున్న సామాజిక పోకళ్ల మధ్యఈ దుర్వ్యవస్థ నేడు పతాక స్థాయికు చేరుకుంది. విద్య అత్యంత ఖరీదైన వస్తువైంది. అది అతి పెద్ద వ్యాపారమై కూర్చుంది. నీతి శతకాలు, సామెతలు, పొడుపు కథలు, గాథలు, పురాణేతిహాసాలు చెప్పే అమ్మలు, అమ్మమ్మలు కరవైన కాలం వచ్చి చాలాకాలమైంది. ఐన్ స్టీన్ చెప్పినా, గాంధీ నెహ్రూలు చెప్పినా చెప్పింది ఒకటే అదిమనోవికాసం! అడ్డాల నాడే మంచి అలవాట్లు అలవాటు చేయమని, గొప్ప కథలు, చరిత్ర, గొప్పవాళ్ళ జీవిత చరిత్రలు చెప్పమని వారంతా కోడై కూశారు. విద్యా విధానంలో 'బిడ్డల శిక్షణ' ప్రత్యేకమైన సబ్జెక్టు.' బిడ్డల శిక్షణ' పేరుతోమహారచయిత గుడిపాటి వెంకటాచలం మంచి పుస్తకం కూడా రాశారు. పిల్లలు ప్రకృతికి కూడా దూరమయ్యారు. సూర్యోదయం, సూర్యాస్తమయం తెలి యదు. చంద్రుడు, వెన్నెల, చుక్కలు చూసే పరిస్థితులు లేనే లేవు. తెలుగు నుడికారం, జాతీ యాలు అస్సలు తెలియదు. మాతృభాషకు దూరమవుతూ మేధో వికాసాన్ని దూరం చేసుకుం టున్న వాతావరణంలోనే ఎక్కువ పాళ్ళు జీవిస్తున్నారు. 12–14 ఏళ్ళ ప్రాయం వరకూ మాతృభాష/ స్థానిక భాషలో బోధన జరిగితే పిల్లలకు గ్రహణశక్తి పెరుగుతుందని తద్వారా మెదడు అత్యంత చురుకుగా పనిచేసే విధంగా ఎదుగుతుందని విద్యాశాస్త్ర నిపుణులు చెబుతున్న మాటలు వినే పరిస్థితిలో అసలు తల్లిదండ్రులే లేరు. ఆ విధంగా ప్రజల డిమాండ్ బట్టి పాఠశాల విద్యా విధానాన్ని ప్రభుత్వాలు అమలు పరుస్తున్నాయి. మాతృభాషపై మమకారాన్ని పెంచడం ఎంత ముఖ్యమో బాల్యంలో మాతృభాషలో బోధన అంతకంటే ముఖ్యం, కీలకమని ఆలోచిం చాల్సింది తల్లిదండ్రులు. ఇంగ్లిష్ రుద్దుడుపై ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవడం వెనకాల మొదటి తప్పు తల్లిదండ్రులదే. మార్పు ఇంటి నుంచే మొదలవ్వాలి. పిల్లల సంక్షేమం, భావ వ్యక్తీకరణ, పరస్పర అవగాహన పెరిగే విధంగా దోహదం చేసే వాతావరణాన్ని కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. పర్యవేక్షణ అందరి బాధ్యత. బాలలకు ఎటువంటి హక్కులు ఉన్నాయో ఎవరికీ తెలియదు. పిల్లలకు అస్సలు తెలియదు. హక్కుల ప్రచారంలో లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ప్రతి పౌరుడికీ ప్రధానంగా ప్రాథమిక విద్య అందాలి. నిర్లక్ష్యానికి గురయ్యే పిల్లల పట్ల శ్రద్ధ వహించాలి. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనం కావాలంటే పేదరికం పోవాలి. శిక్షణ పేరుతో కఠినంగా శిక్షించే సంస్కృతికి పాతరెయ్యాలి. బాలల హక్కుల పరిరక్షణకుగ్రామ పంచాయతీల స్థాయి నుంచి బాధ్యతలు పెంచాలి. పిల్లలకు చుట్టూ మంచి వాతావరణం కల్పించాలి. పోషకాహారం, ఆరోగ్యం, అభివృద్ధి, విద్య, వినోదం అన్నీ అందించాలి. పిల్లల అమ్మకాలు, రవాణాను అడ్డుకోవాలి. సృజన పెంచే అలవాట్లన్నీ అందించాలి. మానసికంగా, శారీరకంగా పటుత్వం పెరిగితే? మళ్ళీ మహాకవి శ్రీశ్రీయే అన్నట్లు..“ కొంతమంది యువకులు ముందు యుగం దూతలుపావన నవజీవన నిర్మాతలు" అవుతారు. నవంబర్ 14 బాలలదినోత్సవం కూడా జరుపుకుంటున్నాం .పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం కూడా. కేవలం సంబరాలు చేసుకుంటే సరిపోదు. మహనీయులు వేసిన బంగారుబాటలో పిల్లలని నడిపిస్తేనే బంగారు భారతం నిర్మాణమవుతుంది.

# తాపత్రయ చింతన..

“తాపత్రయాభీల దావాగ్నులారునే? విష్ణుసేవామృత వృష్టిలేక" అంటూ పోతన కవి తాపత్రయములను భయం కరమైన దావా గ్ని కీలలుగా వర్ణిస్తూ, వా టిని ఆర్పడానికి విష్ణుసేవామృతమనే వర్షం కురవాలి అన్నాడు. అసలు ఈ తాపత్రయాలంటే ఏమిటి అని విచార ణ చేద్దాం. తాపమంటే వేదన, వేడి, భరింపరా ని దుస్థితి అనే అర్థాలున్నాయి. భరిం చలేని చలి బాధను శీత తాపమని, దు స్సహమైన గాడ్పుల బాధను వాత తాపమని, దుర్భరమైన మండుటెండ ల బాధను ఆతప తాపమని వ్యవహరి స్తుంటారు. తీవ్రమైన ఎండను కలిగించే వాడు కనుక సూర్యునికి తపనుడు అని పేరు. దుర్భరమైన వాతావరణ పరిస్థితులను, పరిసరాలను సహిస్తూ, ఆహార పానీయాలను కూడా విస్మరించి తదేక దీక్షతో, ఐహిక/ఆముష్మిక ప్రయోజనాన్ని ఆశించి చేసేది తపస్సు అనబడుతుంది. ఈ తాపములను పెద్దలు మూడు రకా లుగా విభజించారు. అవి (1) ఆధి భౌతిక తాపములు, (2) ఆధిదైవిక తా పాలు, (3) ఆధ్యాత్మిక తాపాలు. ఈ మూడింటిని కలిపి తాపత్రయాలని వారు వ్యవహరించారు. ఆది శంకరా చా ర్యుల “ఆత్మానాత్మ వివేచనం" ఇలా చెబుతుంది. “సర్వేషాం స్థూల దేహా నాం ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక తాపత్రయా గ్నినా దాహ్యత్యం సంభవ తి". లౌకికాగ్ని కొన్ని దేహాలను దహిం ప వచ్చు, కొన్నింటిని దహింపక పోవచ్చు. కానీ తాపత్రయాగ్ని మాత్రం అన్ని దేహా లను దహిస్తుంది. ఆధ్యాత్మికము, ఆధి దైవికము, ఆధిభౌతికము అనేవి మూ డూ తాపత్రయాగ్నులు అన్నారాయన. లోకంలో తాపత్రయం అనే పదం ఆరాటం అనే అర్థంలో వాడుకలో ఉం ది. జీవయాత్రలో మానవులు అనేక విషయాలకై తాపత్రయ పడుతూంటా రు. సంసారంకోసం, సంతానం కోసం తాపత్రయపడటం మానవ నైజం. తమవారికి ఏదైనా ఆపద వాటిల్లినప్పుడూ వారి క్షేమం కోరి తాపత్రయ పడు తుంటారు. బ్రతుకంతా అంతులేని తాపత్రయాలతో పరుగులు పెట్టడంలోనే గడిచిపోతూ ఉంటుంది. మన శాస్త్రాలలో వివరిం చబడిన తాపత్రయాల గురించి ముచ్చటించు కొందాం. తాపత్ర యాలలో మొదటిది ఆధిభౌతిక తాపము. “ భూతమధికృ త్య వర్తత ఇతి ఆధిభూతమ్. అధిభూ తే నక్రియత ఇతి ఆధిభౌ తికం". భూత ములు అంటే ప్రాణులు. వాటివలన ఏర్పడే దుఃఖాలు ఆధిభౌతికాలు. ప్రపం చంలో మానవులు సాటి మను షులతో నే కాక అనేక పశుపక్ష్యాదులతో, క్రిమి కీటకాలతో కలిసి జీవిస్తుంటారు. సాటి మనుష్యుల వలన, జంతువులు, పాములు, తేళ్ళు, ఈగలు, దోమలు, చీ మలు మొదలైన పురుగుల వల్ల, తేనె టీగలు, నల్లులు వంటి కీటకాల వల్ల కలిగే బాధలు ఆధి భౌతిక బాధలు అన బడతాయి. దొంగలు, హంతకులు వం టి మనుషుల వలన మనకు, మన వా ళ్ళకు, మన సంపదలకు కలిగే కష్టనష్టా లు, విష పురుగులు కాటు వేయడాలు, చీమలు, నల్లులు, దోమలు కుట్టడాలు, కుక్కలు, కోతుల వంటి జీవులు కరవడాలు, వాటి వలన కలిగే నొప్పి, సంక్రమించే వ్యాధులు వంటివి అన్నీ ఆధిభౌతిక తాపాలు. శరీరానికి కలిగే ఆకలి, దాహం వంటివి కూడా ఈకోవ లోకే వస్తాయి. వీటిని కొంత వరకు తప్పించుకొనగలిగే వీలుంటుంది. ఆ కష్టం ఎందువల్ల కలి గింది, దానికి విరు గుడేమిటి, నివారించడమెలా అనే విష యాలు మనకు సుపరిచితంగా ఉంటా యి. రెండవది ఆధిదైవిక తాపము. ఇది ప్రకృతి ప్రకోపాల వలన కలిగే తాపము. “ దేవమధికృత్యవర్తత ఇత్యధిదైవమ్. అధిదైవేనకృతమ్ ఆధిదై వికమ్". పిడు గుపాటువంటి దేవతా ప్రకోపం వల్ల కలి గే దుఃఖాలు ఆధిదైవికాలు. అతివృష్టి, అనావృష్టి, సునామీలు, వం`దలు, తు ఫానులు, భూకంపాలు, అగ్నిప్రమాదా లు మొదలైన వాటివలన వచ్చే కష్టాలి వి. సంచిత ప్రారబ్ధ కర్మలవల్ల కలిగే భయం, కోపం, ద్వేషం, ఈర్ష్య, అసూ య, లోభ మోహాదులు కూడా ఈ కోవ లోకే వస్తాయి. స్థూల శరీర ధర్మాలైన జరామ రణాలు కూడా ఆధిదైవిక తాపా లే. వీటినుండి తప్పించుకోవడం మన చేతిలో లేనిది. ఎంతో కొంత, ఏదో వి ధంగా వాటి పరిణామాలు మనం అను భవించ వలసి ఉంటుంది. మూడవది ఆధ్యాత్మిక తాపం. ఆధి వ్యాధులవల్ల కలిగే కష్టాలివి. మనస్సు కు కలిగే ఆందోళన ఆధి. కాగా శరీరాని కి కలిగే జబ్బు వ్యాధి. వీటి వలన కలిగే దుఃఖం ఆధ్యాత్మిక తాపం. మన శ్శరీరాల వలన కలిగే బాధలివి. ఆధ్యా త్మికంనామ “ఆత్మానాం దేహం అధీకృ త్య వర్తతే ఇతి అధ్యాత్మమ్. ఆధ్యాత్మ నా కృతం దుఃఖం ఆధ్యా త్మికమ్". నశ్వ ర మైన ఆత్మ – దేహాన్ని తాత్కాలిక వసతిగా చేసు కొని ప్రవర్తిస్తుంది. ఆత్మ వలన కలిగే కష్టాలు ఆధ్యాత్మి కాలు. చతుర్విధ పురుషార్థాల సాధనలో అంతఃకరణం పడే వివిధ తపనలు, ఏర్ప డే చిక్కులు అనేవి ఆధ్యాత్మిక తాపా లుగా చెప్ప వచ్చు. ఈ తాపంలో శరీరా నికి సంబంధించిన ఆరు ఊర్ములు , ఆ కలి, దప్పిక, జర, రుజ, శోకం, మోహం అనే వాటి వలన కలిగే కష్టాలు కూడా ఆధ్యాత్మిక తాపాలే.

గొల్లాపిన్ని సీతారామ శాస్త్రి

## 159 ఏళ్ళ క్రితం..బందరులో 30 వేలమంది

# ప్రజలు జల సమాధి

1864 నవంబర్ 1 వ తేదీన ఘోర దుర్ఘటన సంభవించింది. ఒకటి కాదు రెండు కాదు 30 వేల ఆత్మలు బందరు పట్టణాన్ని కబళించిన ఉప్పెనలో భీకర సముద్ర ఘోషలో నిశ్శబ్దంగా ఐక్యమయ్యాయి. అప్పటికే.. నౌకా వ్యాపా రంలో ఒక వెలుగు వెలుగుతూ అగ్రగామిగా, దక్షిణ భారతదేశం లోనే ముఖ్య ఓడరేవు ప్రాంతంగా విరాజిల్లుతున్న బందరు ఆ భయంకర ఉప్పెనలో చిగురుటాకులా వణికిపోయింది. ఆ ఉప్పెన కారణంగా బందరు సముద్ర తీరం అంతా భారీ ఇసుకమేటలు వేయడంతో నాటి నుండి బందరు నౌకా యానంకు చరమగీతం పాడినట్లైంది.. వాణిజ్య వ్యాపారం కుంటుబడింది ఓడల రాకపోకలు మహా కష్టమైంది..నేటికీ ఆ ఇసుకమేటలు బందరు పోర్టుకి శాపం అయిందని తద్వారా బందరు అభివృద్ధి కుంటుపడిందని చరిత్ర పరిశీ లించి చెప్పవచ్చు. ప్రస్తుతం బందరు పోర్టు నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వం ఎంతో చిత్తశు ద్ధితో కృషి చేస్తుందని అందరూ ఒప్పుకోవాల్సిందే... ఇప్పుడు నిర్మాణ పనులు జరుగుతున్న పోర్ట్ ఏరియా ప్రాంతంలో సముద్ర తీరంలో లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకమెటను డ్రెడ్జింగ్ ప్రక్రియను వేల కోట్లరూ పాయలతో తొలగిస్తున్నారు.. గత ప్రభుత్వాలు ఇసుక మేటలను సాకుగా బందరు పోర్టు నిర్మాణానికి మొండి చేయి చూపించేవారనేది నగ్నసత్యం. అంతటి ఇసుక మేట తీరంలో ఏర్పడడానికి 1864 నవంబర్ ఒకటవ తేదీన వచ్చిన ఉప్పెన తాలూకా ప్రభావమే. సరిగ్గా... 159 సంవత్సరాల కిందటి నాటి బందరు ఉప్పెన గురించి మనలో చాలా మందికి తెలియదు. రక్తాక్షి నామ సంవత్సరం 1864 నవంబర్ 1 వ తేదీన బందరులో భీకర సముద్ర కెర టాలు 13 అడుగుల ఎత్తున ఎగసిపడి ,780 చదరపు మైళ్ళ పరిధిలో ఆ ఉప్పెన విస్తరించి ప్రాణ..ఆస్తి తీవ్ర నష్టం కల్గిం చింది . నాడు రెవెన్యూ రికార్డుల ప్రకారం బందరు పట్టణంలో 65 వేల మంది జనాభా ఉండగా, అందులో 30 వేల మంది తమకేమి జరుగుతుందో తెలిసేలోపు ఆ భయంకర కాళరాత్రిలో జలసమాధి అయ్యారు. ఆనాడు సముద్రం ఉగ్ర రూపం దాల్చి చెలియల కట్టను దాటి, 17 మైళ్ళు ఊళ్ళపై ఒక్కసారిగా విరుచుకుపడింది, జనావాసాలను ముంచివేసింది. మచిలీపట్నం నుంచి చల్లపల్లి వెళ్లే రోడ్డులో ఉండే నేటి కాలేఖాన్ పేట ప్రాంతం లోని శివగంగ బ్రాహ్మణ అగ్రహా రంలోని 700 మంది ప్రజలు నివసించేవారని ఉప్పెన అనంతరం 630 మంది సముద్రపు రాకాసి అలలలో కొట్టుకుపోయి కేవలం 70 మంది మాత్రమే అక్కడ మిగిలేరని బ్రిటిష్ వారు చరిత్రలో లిఖించారు. అక్కడకు సమీపంలో ఉన్న చింతగుంటపాలెంలో పురుషోత్త సోమయాజి శర్మ అనే ఒకాయన సముద్ర కెరటాలకు ఎక్కడికో కొట్టుకొనిపోయి ఒక తాటిచెట్టు మొవ్వలో చిక్కుకొని తర్వాత రోజున తాడిచెట్టు దిగివచ్చినట్లు నాడు ప్రజలు కథలు కథలుగా చెప్పుకొనేవారు. నాటి బందరులో కోటావారితుళ్ళా సెంటర్ పాత దుర్గామహల్ (ప్రస్తుత యాక్సెస్ బ్యాంకు) ఉన్న ప్రాంతంలో శ్రీ కాంద్రేకుల జోగి జగన్నాధ పంతులు గారి మేడ



( డిసెంబర్ 26 వ తేదీ 1988 వరకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంగా కొనసాగింది. దివంగత శాసనసభ్యులు వంగవీటి మోహన రంగా హత్య అనంతరం జరిగిన అల్లర్లలో ఈ భవనానికి కొందరు ఆ పురాతన మేడకు నిప్పు పెట్టి తగల బెట్టారు ) ఆ ఉప్పెన రాత్రి వందమందికి పైగా ప్రజలు ఆ భవనంలో తల దాచుకొని తమ ప్రాణాలను రక్షించుకొన్నారు. ఆనాటి జిల్లా కలెక్టర్ బ్రిటిష్ అధికారి థారన్ హిల్ ఉప్పెన అనంతరం చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన ఆధ్వర్యంలో ఆంగ్లేయ అధికారులు పోలిసు సిబ్బందితో కలసి కొన్ని బృందాలుగా ఏర్పడి పట్టణమంతా పడి ఉన్న శవాల గుట్టలను ..పశువుల కళేబరాలను భూమిలో పూడ్చి పెట్టారు. 1843 లో ఎడ్మండ్ షార్కి దంపతులు దక్షిణ భారతదేశంలోనే తొలి బాలికల పాఠశాలను మచిలీ పట్నంలో స్థాపించారు. పేద పిల్లలకు హాస్టల్ వసతి కూడా అప్పట్లోనే ఏర్పరి చారు. 1864 నవంబర్ ఒకటో తేదీన సంభవించెను ఘోరమైన ఉప్పెనలో తమ పాఠశాలకు చెందిన 30 మంది బాలికలు సముద్రపు నీటిలో హాస్టల్ గదిలో మునిగిచనిపోగా.. వారినందరిని నేడు షార్కి కాలనీగా పిలవబ డుతున్న ఆ సమీపంలో ఖననం చేశారు. ( అది ప్రస్తుతం రైలు పేట ఎలిమెంటరీ పాఠశాల సమీపంలో వైస్సార్ మునిసిపల్ పార్కుగా నేడు అక్కడ అత్యంత సుందరంగా రూపొంది ంచబడింది ) అలాగే పట్టణ పొలిమేర్లలో ఖనన కార్యక్రమానికి నోచుకోని అనేక శవాలను పీక్కుతినేం దుకు వందలాది రాబందులు గుంపులు గుంపులుగా ఆకాశం నుంచి కిందకు వాలిన భీకర దృశ్యాలు చూసి ఎందరో చలించిపోయారు. ఇంతటి ఉప్పెనలో సైతం నాడు బతికిన కుక్కలు శవాహారంకు అలవాటు పడ్డాయట ... నేడు ఆనందపేట సమీపంలో ప్రస్తుత డీమార్ట్ పక్కన ఉన్న సెయింట్ మేరీస్ చర్చి ఆ ఉప్పెన విలయ తాండవంకు సజీవసాక్ష్యంగా నిలిచింది. అక్కడ సముద్రపు నీరు చర్చి గోడలు ఎనిమిది అడుగుల మేరకు ప్రవహించిందని నాటి తరం చెప్పుకొన్నారు.. చర్చి వెలుపల గోడల ఎనిమిది అడుగులు ఎత్తున ఆ ఉప్పునీటి చారిక ఇప్పటికీ స్పష్టంగా కనబడుతుంది. కొన్ని వందలసార్లు సున్నం వెలుపల చర్చి గోడలకు వేసినప్పటికీ జాగ్రత్తగా పరిశీలిస్తే నేటికీ ఆ ఘోర దుర్ఘటన తెలియజేస్తూ గోడ పై ఒక గీత కనబడుతూనే ఉంటుందని పలువురు అంటుంటారు. ఉప్పెన అనంతరం బందరు పరిసర ప్రాంతాలపై సముద్రపు నీరు ప్రవహించిన కారణంగా వ్యవసాయ భూములు చౌడు బారిపోయాయి. నూతులలో తీయని నీరు సైతం ఉప్పునీరుగా మారి పోయింది. నాడు ప్రజలకు తాగునీరు దొరకడం ఎంతో కష్టమైంది. అప్పట్లో కొందరు వ్యాపార వర్గాలు తాగునీటికోసం 17 వేల రూపాయలు విరాళంగా సేకరించి జిల్లా కలెక్టర్ థారన్ హిల్ కు అందించారు. ఆయన మరో 30 వేల రూపాయలను ప్రభుత్వం నుంచి సమీకరించి నాటి నాగులేరు నుంచి కోనేరు సెంటర్ వరకు భూగర్భ పైప్ లైన్ నిర్మించారు. అప్పట్లో టౌన్ ప్రజానీక మొత్తం తాగునీటి అవసరాలను తీర్చింది నాటి కోనేరు. నేడు కొందరు మూరు?లు ఆ ప్రాంతా న్ని బహిరంగ మూత్ర విసర్జన ప్రాంతంగా ఎన్నుకోవడం దురదృష్టకరం. ఆనాటి ఉప్పెనలో వేలాదిమంది జలసమాధి కాగా, అంతటి ఘోర విషాదంలోనూ కొందరు స్వార్ధపరులు ధనమే పరమావధిగా మృతుల శరీరాలపై బంగారు ఆభర ణాలు సేకరించే పనిలో నిమగ్నమైయ్యారంట . వీరు బస్తాల కొద్ది బంగారం శవాలపై సేకరించి వాటిని కరిగించి.. తర్వాత వాటిని కరగబెట్టి బంగారు ఇటుకలుగా మార్చి పట్టణంలోనే అత్యంత ధనవంతు లుగా పైపైకి ఎదిగిపోయారని అప్పట్లో వృద్ధ తరం ప్రజలు తమ వారసులకు చెప్పారు అంతేకాక, మరో కథ కూడా నాడు ప్రాచుర్యంలోకి వచ్చింది. ఉప్పెనలో చనిపోయినవారి శాపం తగిలిన కారణంగా ఆనాడే టన్నులకొద్ది బంగారం సేకరించిన ఒక వ్యక్తి కుటుంబంలో మూడు తరాల వరకు ఒక వింత ఘటన కొనసాగిందంట. స్వార్థ శునకం మాదిరిగా కనకం మృతులపై నుంచి సేకరించినవాడికి అప్పట్లో భోజనం చేస్తుంటే కంచంలో అన్నం పురుగులుగా మాదిరిగా లుకలుక లాడుతూ కనిపించేదని దాంతో కళ్ళకు గంతలు కట్టుకొని బలవంతన ఆహారం తీసుకొనేవాడని ఆనాటి పెద్దలు తమ పిల్లలకు పాపపు సొమ్ము ఎలా చేస్తుందో తెలియచెబుతూ ఈ ఉదాహరణ చెప్పేవారు. ఈ ఉప్పెన తీవ్రతకు బీతిలిన ఎందరో బందరును విడిచి వేరే ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. 1864 నవంబర్ ఒకటో తేదీన సంభవించిన ఘోం`మైన ఉప్పెనను గుర్తుచేస్తూ సజీవసాక్షిగా నిలిచిన ఆ స్తూపం ముందు ఒక్క గులాబీ పూవ్వి అయినా ఉంచకపోవడం..చరిత్రను విస్మరించడం ఎంతో బాధాకరం..

# కనుమరుగైన జర్నలిస్టుల రక్షణ

ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్ట కాలం దాపురించింది. మీడియా కు స్వేచ్ఛ, జర్నలిస్టులకు రక్షణ ఎండ మావులే అవుతు న్నాయి. గత కొన్నేళ్లలో ప్రపంచం లోని పలు దేశాలలో దాదాపు వెయ్యి మంది జర్నలిస్టులు విధి నిర్వ హణలో హత్యకు గురయ్యారు. మన దేశం లోనూ హత్యలకు, చిత్ర హింసలకు, దాడులకు గుర వుతున్న సంఘటనలు లేక పోలేదు. మే 3వ తేదీ “ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవం బరు 2న “జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం", నవంబరు 16న “భార త పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థి తులలో మార్పు రాక పోవడం విచారకరం. జర్నలిస్టులకు రక్ష ణ చర్యలు తీసుకోక పోవడం బాధాకరం. నవంబరు 2వ తేదీ దినం విషయానికి వస్తే అంతర్జాతీయ భావ ప్రకటనా స్వేచ్ఛ పరస్పర మార్పిడి ' (ఇంటర్నేషనల్ ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ ఎక్స్చేంజ్ – ఐఎఫ్ఇఎక్స్) అనే ఒక ప్రపంచ పౌర సంస్థల య ంత్రాంగం ప్రతి ఏడాది నవంబరు 2న 'జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం' 2011లో నిర్ణయించింది. ఆ తేదీని ఎందుకు ఎంచు కున్నారంటే 2009 నవంబరు 23న ఫిలిప్ప యిన్స్ లోని మాగు యిండానా ప్రాంత గవర్నర్ ఎన్నికలో ఒక అభ్యర్థి నామినేషన్ పత్రాలు దాఖలు చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు కొందరితో పాటు, వార్తా సేకరణకై పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు కూడా వెళ్లారు. వారి వాహన శ్రేణిపై విరుచుకు పడిన సాయుధ ముఠా, వారందరినీ అభ్యర్థి మద్దతు దారులుగా భావించి కిడ్నాప్ చేసి కాల్చి చంపింది. ఈ దారుణ కాండలో 58 మంది మరణించగా వారిలో 34 మంది జర్నలిస్టులే వున్నారు. 2013లో ఐఎఫ్ఇఎక్స్ సభ్యులు, భావ ప్రకటనా స్వేచ్ఛను కోరుకొనే పౌరసమాజ కార్యకర్తల వినతి, పరిస్థితి తీవ్రత మేరకు 2013 డిసెంబరులో ఐక్యరాజ్య సమితి 70వ వార్షికోత్సవం సందర్భంగా జనరల్ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించి నవంబరు రెండవ తేదీని 'జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం' పాటించాలని నిర్ణయించింది. అదే సంవత్సరం నవంబరు రెండున మాలీ దేశంలో వార్తల సేకం`ణకు వెళ్లిన ఇద్దరు ఫ్రెంచి జర్నలిస్టులు ఘిస్లైన్ డ్యూపాంట్, క్లాడె వెర్లోన్‌లను హత్య చేశారు. అప్పటి నుంచి జర్నలిస్టుల మీద నేరాలు చేసిన వారెవరినీ వదలవద్దంటూ ఐఎఫ్ఇఎక్స్ సంస్థ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. ఏటా ఆ రోజు ఐరాస సభ్య దేశాలు తమ దేశాలలోని జర్నలిస్టుల కేసులను సమీక్షిం చాలని, దోషులకు శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకో వాలని నివేదికలు ప్రకటించాలని యునెస్కో సభ్యదేశాలకు లేఖలు రాయటమే గాకుండా ప్రతి సంవత్సరం ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నది. స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చు కొనేవి. తరువాత దేశ మీడియాలో ఆగీత చెరిగి పో యింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారి భజనచేస్తూ లాభార్జనే ప్రధాన వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఫణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు, చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ



ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తనకు తగిన ఆదాయం, లాభా లు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే. కొ న్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ వుండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడి దారు లు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుం డా పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ము కోవటానికి ఏమాత్రం వెనకా డటం లేదు. ఈ కారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికా రంలో వున్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేత ల్లోకి తీసుకొ నేందుకు ప్ర యత్నిచడం కొనసాగుతున్నది. లొంగని వాటి ఆర్థిక మూలాలను దెబ్బ తీసేందుకు, తద్వారా వాటి మూతకు ప్రయతాలు జరుగడం నిత్య కృత్యమే. మీడియా స్వేచ్ఛకు కలు గుతున్న హాని గురించి ఒక్క మాట కూడా రాయలేని నిస్స హాయ సంపాదకులను నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్ గా మన్ననలను పొందిన మీడియా రియలెస్టేట్‌గా మారిపో యిందనే ఆరోపణలు నిత్యం వినాల్సి వస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగి పోయింది. ఒకరి ప్రయోజనాలను ఇంకొకరు కాపాడు కుంటున్నారు. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో వున్నపుడు దానిని అడ్డుపెట్టుకొని లాభాలు సంపాదించటం, ప్రతిపక్షంలో వున్నపుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవటం గతంలో జరుగుతున్నదే. ఇప్పుడు రాజకీయ నేతలు, వారి కనుసన్నలలో మెలిగే మీడియా సంస్థలు ఎక్కడ అధికారం వుంటే ఆవైపే చేరటం రివాజుగా మారింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించటంతో పత్రికా స్వేచ్ఛ హరించుకు పోతున్నది. పాలక పక్షాలు స్వార్థమే పరమార్థంగా వ్యవహరిస్తున్నా యన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్‌షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బిజెపి వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్‌ను అమలు జరుపుతున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాక పోవటం లేదా కనిపించీ కనిపించ కుండా ఒక మూలన పడ వేయటమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపి వేయటం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డు కోవటాన్ని చూస్తున్నాం. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తు తున్నాయి. నిజం మూడు అడుగులు వేసే లోగా అబద్ధం ముప్పై అడుగుల ముందు వుంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడు తున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసుకో లేని గందరగోళంలో జనాన్ని పడ వేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసేకుట్ర దీనిలో వుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న గోబెల్స్ ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటు లోకి రావటంతో గోబెల్స్‌లు వికటాట్టహాసం చేస్తు న్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తి పోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించటం మనకు నిత్యం అనుభవైక వేద్యమే. ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు కూడా ఇందుకు తమవంతు తోడ్పాటును అందిస్తున్నాయి. అందువలన నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందర గోళానికి గురి అవుతున్నారు. మన దేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్ప డింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. స్వేచ్ఛాయుతమైన, జవాబుదారీ తనంతో కూడినదిగా మీడియా వుండాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. ఆచరణలో స్వేచ్ఛను హరించే వారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియా సంస్థల నూ సరైన దారిలో పెట్టటంలో ప్రెస్ కౌన్సిల్ చేష్టలు ఉడిగి ఉంది. ఘటనలపై విచారణలు జరపటం, సిఫార్సులు చేయ టం, సుభాషితాలు చెప్పటం తప్ప దానికి ఎలాంటి అధి కారాలు లేవు. దేశంలో ప్రెస్ కౌన్సిల్ నేడు ఏమీ చేయలేని స్థితి లో ఉం ది. అటు తప్పు చేసిన యాజ మాన్యాలను, ఇటు మీ డియా స్వే చ్ఛను హరిస్తున్న ప్రభుత్వాలను నిలదీయలేని సంకట స్థితిలో వుంది. ప్రెస్ కౌన్సిల్‌కు, ప్రజాస్వామ్య పద్దతుల్లో ప్రతినిధుల ఎం పిక జరగాలని, న్యాయమైన డిమాండ్లను ఎవరూ పట్టించు కోవటం లేదు.

రామ కిష్టయ్య సంగనభట్ల

# రేగాటిపల్లి లో సి సి రోడ్లకు భూమి పూజ చేసిన మంత్రి

## ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

### ధర్మవరం నియోజకవర్గ వర్గాన్ని అభివృద్ధి దిశగా తీసికెళ్తా. ?? రాష్ట్ర వైద్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్.

**ధర్మవరం నవంబర్ 1, (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని రాష్ట్ర వైద్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారంనాడు ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోను, అలాగే ధర్మవరం మండల పరిధిలో విస్తృతంగా పర్యటించి రేగాటిపల్లి చెరువు వద్ద, అలాగే ధర్మవరం చెరువు వద్ద చెరువులు నిండి పొర్లుతున్నందున జలహారతి ని నిర్వహించారు. అలాగే రేగాటిపల్లి లో జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తో కలిసి గ్రామంలో సి సి రోడ్లను నిర్మించడానికి భూమి పూజ ను నిర్వహించారు. ధర్మవరం మండల వ్యాప్తంగా రూ, 40 లక్షల రూపాయులతో 11 సి సి రోడ్లు మంజూరు అయ్యాయి.సి సి రోడ్ల యొక్క పనులను ప్రారంభించారు.అనంతరం ధర్మవరం పట్టణ నడిబొడ్డున ఉన్న శ్రీ పాండురంగ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈ దేవాలయాన్ని నిర్మించి 100 సంవత్సరాలు పూర్తి అయినందున ఈ దే వాలయొక్క పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ , 10000000 (ఒక కోటి ) రూపాయల నిధులను విడుదల చేసిందని, ప్రస్తుతం దేవాలయ ఆలయ కమిటీ వద్ద నిల్వ ఉన్న రూ 250000 (ఇరవై ఐదు వేల ) రూపాయులతో కలుపుకొని మొత్తం రూ, 12500000 (ఒక కోటి ఇరవై ఐదు లక్షల )రూపాయులతో శ్రీ పాండురంగ స్వామి దేవాలయాన్ని నిర్మిస్తామని ఆయన అన్నారు. ఈ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి, విరివిగా విరాళాలు ఇవ్వాలని ఆయన



ప్రజలకు ఒక పిలుపును ఇచ్చారు. రేగాటిపల్లి గ్రామంలో ను, అలాగే ధర్మవరం పట్టణంలో ఉన్న చెరువుల లో ప్రత్యేక పూజలు నిర్వహించి, జలహారతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం మహిళలకు ఉచితంగా ఇస్తున్న సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల ను లబ్ధిదారులకు పంపిణి చేసారు. అనంతరం ధర్మవరం పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమయంలో అధికారులను ఆదేశిస్తూ. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతియొక్క సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి చేరివేసే బాధ్యత అధికారులదే బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రితో పాటుగా ధర్మవరం మున్సిపాలిటీ, ధర్మవరం మండల ప్రభుత్వ అధికారులు,అలాగే బీజేపీ టీడీపీ జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు, అబిమానులు పాల్గొన్నారు.

## నూతన ఆలయంలో

# కొలువుదీరిన కొల్లాపురమ్మ స్వామి

### అంగరంగ వైభవంగా సాగిన కొల్లాపురమ్మ స్వామి రథోత్సవం





**చెన్నేకొత్తపల్లి, నవంబర్ 1, (ఆంధ్రపత్రిక) :** ప్రజల సహాయ, సహకారాలతో ఆలయ కమిటీ సభ్యులు యొక్క ప్రత్యేకమైన శ్రద్ధతో మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి లో నూతనంగా శ్రీ కొల్లాపురమ్మ స్వామి దేవాలయం ను నిర్మించిన విషయం తెలిసిందే. ఈ యొక్క నూతన ఆలయంలో అమ్మవారి మూల విరాట్ కొలువుదీరింది. ఈ నూతన ఆలయం నిర్మించిన మీదట మొట్ట మొదటిసారిగా వచ్చిన దీపావళి పండుగను పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు అలాగే గ్రామ ప్రజాలంతా కలిసి నూతన దేవాలయాన్ని వివిధ రకాల విద్యుత్ దీపాలతో అలంకరించారు.అలాగే వివిధ రకాల పుష్ప గుచ్చాలతో అమ్మవారి మూల విరాట్ విగ్రహాన్ని ,అలాగే అమ్మ వారు రథం ను ఎంతో ఆకర్షణీయముగా అలంకరించారు.గురువారం ఉదయం 4 గంటల నుండి పురోహితుల ద్వారా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అలాగే మహిళా భక్తులు దేవాలయానికి తరలివచ్చి, పూజలు నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. సాయంకాలం 5 గంటల నుండి రాత్రి 10 గంటలవరకు గ్రామంలో కోల్లాపురమ్మ స్వామి వారి యొక్క రథాన్ని గ్రామములో ఉన్న ప్రధాన పురవీధుల్లో ఊరేగించారు. రథోత్సవం ను తిలకించేందుకు అమ్మవారి భక్తులు విశేషంగా తరలివచ్చారు.పండుగను పురస్కరించుకుని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు ,తమ బంధువులను, స్నేహితులును పిలిపించుకుని ఎంతో సంతోషంగా ఈ యొక్క దీపావళి పండుగ యొక్క వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించి కున్నారు.

## బద్వేలులో ప్రేమోన్మాది చేతిలో మరణించిన

# బాలిక కుటుంబాన్ని ఆదుకున్న వైస్ జగన్ కు కృతజ్ఞతలు

### నూర్ బాష్ దూదేకుల సంఘం హర్షం వ్యక్తం



**కడప, నవంబర్ 1, (ఆంధ్రపత్రిక) :** బద్వేలు సంఘటనలో మృతి చెందిన బాలిక కుటుంబాన్ని మాజీ ముఖ్య మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆదుకున్న సందర్భంగా నూర్ బాషా దూదేకుల సంఘం కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసినట్లు దూదేకుల సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా తెలిపారు శుక్రవారం స్థానిక ఏడు రోడ్ల కూడలి వద్ద ఉన్న ఆ సంఘం కార్యాలయం లో సుంకేసుల బాదుల్లా విలేకరులతో మాట్లాడారు అక్టోబర్ 19 తేదిన బద్వేలు లో మైనరు బాలిక దస్తగిరమ్మ ను ప్రేమోన్మాది విగ్నేష్ పాశవికంగా హతమార్చిన విషయం రాష్ట్రంలో సంచలనం రేపిన ఘటనపై జిల్లా వైస్సార్సీపీ నాయకులు ఎంపీ వైస్ అవినాష్ రెడ్డి జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా స్థానిక ఎమ్మెల్యే సుధా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి లు స్పందించి దస్తగిరమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యాన్ని భరోసా కల్పించి వైస్సార్సీపీ అధినేత వైస్ జగన్ దృష్టికి తీసుకొని వెళ్లి జగనన్న ను వారి ఇంటికి పిలిపించి పరామర్శించి 10 లక్షలు ఆర్థిక సాయం చేయడం పట్ల జగనన్నకు జిల్లా వైస్సార్సీపీ నాయకులకు నూర్ బాష్ దూదేకుల సంఘం యావత్తు రుణపడి ఉంటుందని తెలిపారు ప్రేమోన్మాది విగ్నేష్ ను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పగిడాలా పెద్దన్న జిల్లా నాయకులు నాగూరుకుళాయిప్ప అబ్దుల్ సుభాన్ కమాల్ తదితరులు పాల్గొన్నారు

# చెన్నేకొత్తపల్లిలో సీసి రోడ్ల నిర్మాణానికి అడ్డంగా ఉన్న

# అక్రమ కట్టడాలు తొలగింపు

### రోడ్డుకు మధ్యలో దేవైడర్ వేసి చెట్లు నాటాలని కాలనీ ప్రజలు ఆశిస్తున్నారు





**చెన్నేకొత్తపల్లి, నవంబర్ 1, (ఆంధ్రపత్రిక) :** రాష్ట్ర అభివృద్ధి కి ప్రాధాన్యతను కల్పించి రాష్ట్రంలో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్న ఉద్దేసంతో ప్రభుత్వం ముందుకు వెళ్తున్నది. అందులో భాగంగా రాప్తాడు నియోజకవర్గములోని 6 మండలాలలో ప్రధానంగా ఉన్న రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు రాప్తాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ప్రత్యేక చొరవ తీసుకొని ఆయా గ్రామాలలో ప్రజలకు ఉపయోగకరంగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులైన జాతీయ ఉపాధిహామీ పథకానికి సంబంధించిన నిధులతో రాప్తాడు నియోజకవర్గ ఉన్న కొన్ని గ్రామాలలో సి సి రోడ్లు ( సిమెంట్, కాంక్రీట్ రోడ్లు ) ను వెయిస్తున్నారు. ఇందులోభాగంగా చెన్నేకొత్తపల్లి మండలంలో ఉన్న గ్రామాలలో 69 సి సి రోడ్లకు గాను రూ, 3 కోట్ల 65 లక్షల రూపాయలతో సి సి రోడ్లను నిర్మిస్తున్నారు. ముఖ్యంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రత్యేకమైన ఆశక్తిని కనుపరుస్తూ మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి లో రూ, 67 లక్షల 50000 లరుపాయులతో 6 సి సి రోడ్లను నిర్మిస్తున్నారు. ఇందులోభాగంగా చెన్నేకొత్తపల్లి లోని కీర్తిశేషులు పరిటాల రవీంద్ర కాలనీలో ఉన్న 40 అడుగుల రోడ్డులో రూ, 30 లక్షల రూపాయలతో సి సి రోడ్డును వేయడానికి అడ్డంకిగా ఉన్న అక్రమ కట్టడాలను గురువారం జె సి బి ద్వారా తొలగించారు. ఈ రోడ్డులో ఇరువైపులా ఉన్న అక్రమ కట్టడాలను తొలగించారు.ఎవ్వరినీ ఇబ్బందులకు గురి చేయడం, అర్థికంగా నష్టపరచడం మాయొక్క ధ్యేయం కాదని, కానీ మన గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఈ సి సి రోడ్ల నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని స్థానిక ముగా ఉన్న అధికార పార్టీ నాయకులు కోరుతున్నారు. చెన్నేకొత్తపల్లి గ్రామములో 40 అడుగుల రోడ్డు కేవలం పరిటాల రవీంద్ర కాలనీలో మాత్రమే ఉన్నది కావున ఈ రోడ్డులో సి సి రోడ్డు నిర్మాణ సమయంలో సుందరీకరణ పనులనూ, పచ్చదనాన్ని దృష్టిలో ఉంచుకుని సి సి రోడ్డు మధ్యలో చెట్లను నాటి,ఇరువైపులా సి సి రోడ్డును నిర్మించి, ఆహ్లాదకరంగా ఈ రోడ్డును తీర్చి తీద్దాలని పరిటాల రవీంద్ర కాలనీ ప్రజలు ఆశిస్తున్నారు.

# ప్రతి శుక్రవారం డ్రైడే పాటించండి- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

### డాక్టర్ విజయ వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లె

**బద్వేలు నవంబర్ 1, (ఆంధ్రపత్రిక) :** శుక్రవారం బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని తొట్టిగారిపల్లె వార్డు సచివాలయం పరిధిలోని తొట్టిగారిపల్లి నందు డ్రైడ్ ఫ్రైడే ఫ్రైడే నిర్వహించడమైనది.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా డాక్టర్ జే.వినయ్ కుమార్ వైద్యాధికారి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం తొట్టిగారిపల్లి వారు హాజరై ప్రతి శుక్రవారం నీటి నిలువ ఉన్న తొట్లు మరియు సంపులను ఒక అరగంట శుభ్రం చేసి ఆరబెట్టి మరల నీళ్లు పట్టవలెను దీనివలన దోమలు,దోమల లార్వా నివారించవలసిన ఆవశ్యకత ఎంతైనన్నదని పేర్కొనడమైనది.ఈ విధంగా చేయటం వల్ల దోమల ద్వారా వచ్చు అంటువ్యాధులైన డెంగు మలేరియా చికెన్ గున్యా జ్వరాలు నివారణ చేసుకోవచ్చుని, మరియు పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించుట వలన మన చేతిలోనే మన ఆరోగ్యం ఉంటుంది కావున ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించి అంటువ్యా ధులకు దూరంగా ఉందిరని పేర్కొనడమైనది, ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బందిప్రతి ఇంటికివెళ్లి వ్యక్తిగత పరిశుభ్రత పైన పరిసరాలు పరిశుభ్రత పైన వ్యాధి నిరోధక టీకాలు పైన గర్భిణీ స్త్రీల సంరక్షణ బాలింతల సంరక్షణ పైన ప్రజలకు అవగాహన కల్పించడం అయినది, ఈ కార్యక్రమంలో బి. వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్, మరియు సబ్



యూనిట్ ఆఫీసర్ బ్రహ్మాజీ పాల్గొని, ఫ్రైడే డ్రై డే పైన పరిసరాల పరిశుభ్రత పైన ప్రజలకు అవగాహన కల్పించడం అయినది, ఈ కార్యక్రమంలో డాక్టర్ జె వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్, సబ్ యూనిట్ ఆఫీసర్ బ్రహ్మాజీ హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య ఆరోగ్య సిబ్బంది పద్మావతి వసుంధర ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

# రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారులు

బద్వేలు నవంబర్ 1(ఆంధ్రపత్రిక): శుక్రవారం బద్వేలు మండలం చింతల చెరువు రైతు సేవా కేంద్రం పరిధిలోని బయనపల్లి గ్రామంలోని గ్యాప్ పొలం బడి -ఇన్డ్ గ్యాప్ సర్టిఫికేషన్ లో భాగంగా ఉత్తమ యాజమాన్య పద్ధతులుతో సాగు చేస్తున్న రమణా రెడ్డి వరి పొలాన్ని సందర్శించడం జరిగింది.పంట పొట్ట దశలో ఉన్నది. కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ను గమనించడం జరిగింది.నివారణకు కోరజెన్ ఏఎకరాకు 50 మిల్లీ లీటర్లు లేదా ఫేమ్ ఏ60 మిల్లీ లీటర్లు చొప్పున 200 లీటర్లు మందు ద్రావణం పిచికారి చేయాలి. కాండం తొలుచు పురుగు నియత్రణకు లింగాకర్శక బుట్టలు ఎ కరాకు కనీసం 8 బుట్టలు అమర్చడం గురించి వివరించడం జరిగింది.అనంతరం చింతల చెరువు రైతు సేవా కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్ లను పరిశీలించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో సమీక్షించడం జరిగింది.ప్రకృతి వ్యవసాయ రైతుల సంఖ్య, విస్తీర్ణం పెంచాలని,సదరు పద్దతులు అవలంబిస్తున్న రైతుల జాబితా రైతు సేవా కేంద్రం లలో ప్రదర్శించాలి.అనంతరం పుట్టాయపల్లి రైతు సేవా కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.రైతులతో ముఖాము నిర్వహించి రైతుల అవసరా లను గుర్తించడం జరిగింది.యూరియా, డి ఏ పి,పోటాష్ ఎరువులను రైతు సేవా కేంద్రం ద్వారా పంపిణీ చేయాలి అని కోరడం జరిగింది.సగిలేరు నది పరివాహక ప్రాంతంలో దాదాపు 400 ఎకరాలలో వరి ప్రస్తుత రబీ సీజన్ లో సాగు కు అవకాశం ఉంది.కూనవరం సన్నాలు,(ఖం2638)తెలంగాణ సోన (%=చీ=% 15048) అనే రకాలు సాగు చేస్తున్నారు.కొంత మంది రైతులు డ్రం సీడర్ వాడి వరి సాగు చేస్తున్నారు. పచ్చి ఆకు ( గ్రీన్ లీఫ్ మేన్యూరింగ్)



తొక్కి నాటడం మంచి పద్ధతిని గమనించడం జరిగింది.సుడోమోనాస్ తో విత్తన శుద్ధి అవసరం అని తెలిపారు. పత్తి పంట తర్వాత వెంటనే వరి సాగు చేస్తున్న రైతులు ఎరువుల యాజమాన్యం లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి.పొటాష్ ఎరువును వాడడం మంచిది.పశువుల ఎరువు వాడితే సేంద్రియ కర్బనం భూమిలో వృద్ధి చెందుతుంది.భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం మంచిది. రబీలో ప్రతి రైతు ఈ పంట నమోదు తప్పని సరిగా చేయించుకోవాలి. ప్రకృతి వ్యవసాయ విధానాలు కూడా అవలంబించాలి.వివిధ రకాల సేవలు రైతు సేవా కేంద్రం లో పొందవచ్చు. ప్రభుత్వ ప్రయోజనాలు, పథ కాలు అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి అందేలా చూడాలని రైతు సేవా వ్యవసాయ సహాయకులు కు సూచించడం జరిగింది.రైతులకు ఎల్లవేళ లా అందుబాటులో ఉండాలి అని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించడం జరిగిందని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజు తెలిపారు.

## ధర్మవరం మున్సిపాలిటీని

# అభివృద్ధి బాటలో నడిపిద్దాం

### మీ అందరి సహాయ సహకారాలు ఎంతో అవసరం

### ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



ధర్మవరం నవంబర్ 01 (అంధ్రపత్రిక ): ధర్మవరం మున్సిపాలిటీ ని అన్ని విధాలా అభివృద్ధి బాటలో నడిపించేందుకు మీ అధికారులు కౌన్సిలర్ల అందరి సహాయ సహకారాలు ఎంతో అవసరమని మీ అందరి సహాయంతో ముందుకు వెళ్తామని ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారంనాడు ధర్మవరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో జరిగిన కౌన్సిల్ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కౌన్సిల్ సమావేశానికి మొట్టమొదటిసారి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి దిశలో తీసుకొని అంశంలో భాగంగా 53 అంశాలపై కౌన్సిలర్లతో చైర్మన్ లక్ష్మి ఆధ్వర్యంలో చర్చించడం జరిగింది. కౌన్సిలర్లు అందరూ కూడా 53 అంశాలపై తమ ఆమోదమును తెలిపారు. అనంతరం కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, రామకృష్ణ, బ్రహ్మయ్య, తదితర కౌన్సిలర్లు పట్టణములో నెలకొన్న సమస్యలను వారు చైర్మన్ తో పాటు మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలో వీధి దీపాల వీధి దీపాల సమస్య, సమాధుల సమస్య, మున్సిపల్ ఆఫీసుకు వచ్చే కరెంటు బిల్లు సమస్య, ధర్మవరం టు చిన్నూరుకు వెళ్లేందుకు బ్రిడ్జ్ ఏర్పాటు, డ్రైనేజీ సమస్య, కాలువలను సైజు పెంచే సమస్య, చెత్తను తొలగించేందుకు వచ్చే ఆటోలు సరిగా రావడం లేదని, పురపాలక సంఘానికి రావలసిన టౌన్ ప్లానింగ్ నిధులు సొంత నిధులకు వెళుతున్నాయని టౌన్ ప్లానింగ్ అధికారుల యొక్క అవినీతి అధికంగా ఉందని,తదితర సమస్యలన్నీ కూడా కౌన్సిల్స్ కౌన్సిల్ దృష్టికి తీసుకుని వచ్చారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ పట్టణంలో ఉన్నటువంటి సమస్యలన్నింటిని కూడా సామరస్యంతో కౌన్సిలర్లు యొక్క సలహా సూచనలతో సమన్వయంతో పట్టణ



అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అవసరమైతే కేంద్ర ,రాష్ట్ర నిధులతో ధర్మావరాన్ని ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పట్టణ అభివృద్ధికి సహకరించాల్సిన బాధ్యత కౌన్సిలర్లు, అధికారులు దేనిని తెలిపారు. తదుపరి టౌన్ ప్లానింగ్ విషయంలో అవినీతి విషయం జరుగుతున్నది వాస్తవమేనని, దీనిపై సంబంధిత అధికారులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు గైకొంటామని వారు హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధిలో అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు, మున్సిపల్ కమిషనర్ తమ విధులను బాధ్యతగా సేవాభావంతో చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఎక్కడ ఎటువంటి సమస్యలు పరిష్కరించకపోతే సంబంధిత అధికారులు సిబ్బంది మీద కఠిన చర్యలు తప్పక తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. తొలుత మున్సిపల్ కార్యాలయానికి నూతనంగా వచ్చిన ఉద్యోగులను పరిచయం చేసుకున్నారు. పట్టణంలో చెత్త విషయంలో మాత్రం ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేస్తూ అపరిశుభ్రత లేకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలిపారు. పట్టణ సమస్యలకు నూతన కమిషనర్ ప్రమోద్ కుమార్ కూడా సమాధానమిస్తూ, అన్ని సమస్యలు పరిష్కరించే విధంగా తాను కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి, చైర్ పర్సన్ తో పాటు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఆర్వో, మేనేజర్, ఇంజనీరింగ్ విభాగపు అధికారులు, తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## రోడ్డులో ఏర్పడిన గుంతలను పూడ్చిన

# ఆర్ అండ్ బి అధికారులు

### అంధ్రపత్రిక ఎఫ్ఫెక్ట్

**చెన్నేకొత్తపల్లి, నవంబర్ 1, (ఆంధ్రపత్రిక) :** అంధ్రపత్రిక దిన పత్రికలో గురువారం ప్రచురితమైన లిప్రజల ప్రాణాలతో చేలాగాట మాడుతున్న ఆర్ అండ్ బి అధికారులులి అన్న కథనం కు ఆర్ & బి అధికారులు స్పందించి శుక్రవారంనాడు ఎన్ ఎస్ గేటు నుండి ధర్మవరం పట్టణానికి ఆర్ అండ్ బి రోడ్డులో చందమురు క్రాస్ వద్ద ఏర్పడిన గుంతులను తాత్కాలికంగా మట్టితో రోడ్డులో ఏర్పడిన గుంతులను పూడ్చివేశారు. ధీంతో ప్రజలకు, ప్రయాణికులకు, వాహన చోదకులకు కొంతమేర ఉపశమనం కలిగింది. ధీంతో అంధ్రపత్రిక దిన పత్రిక యాజమాన్యానికి, పాత్రికేయుడికి ప్రత్యేకమైన ధన్యవాదాలు వారు తెలియ చేశారు.


ప్రజల ప్రాణాలతో చేలాగాట మాడుతున్న ఆర్ అండ్ బి అధికారులు





# అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్డీఏ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇస్తుంది

## దీపం 02 ద్వారా ఉచితంగా గ్యాస్ సీలిండర్ల పంపిణీ

## మహిళల ముఖాలలో నవ్వును చూడడమే ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర వైద్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్



**ధర్మవరం నవంబర్ 01 (ఆంధ్రపత్రిక):** ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తోందని, అలాగే దీపం 02 పథకం ద్వారా ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సీలిండర్ల ను ఇస్తామని, మహిళల ముఖాలలో చిరు నవ్వులు చూడడమే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారంనాడు పట్టణంలోని లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద ఏర్పాటు చెందిన ఉచిత సీలిండర్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చారు. ఈ కార్యక్రమం ధర్మవరం ఆర్ డి ఓ మహేష్ అధ్యక్షత న జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఒక కోటి యాభైఐదు లక్షల మందికి నేడు దీపం 02 పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ సీలిండర్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వీటి భారం ప్రభుత్వం పై ఒక సంవస్తారానికి రూ, 2685 కోట్ల రూపాయలను చెల్లించడం జరుగుతుంది అని అన్నారు మొదటి



విడతలో రూ 894 కోట్ల రూపాయలను విడుదల చేసి రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల మందికి ఉచితంగా దీపావళి కానుకగా గ్యాస్ సీలిండర్ల ను ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఒక గ్యాస్ సీలిండర్ ధర రూ 876 రూపాయలు కాగా ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ 25 రూపాయిలను భరిస్తుంది, మిగతా రూ 851 రూపాయల ను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. ధర్మవరం పట్టణములో ఉన్న లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో 61 వేలా గ్యాస్ కనెక్షన్ల. కలిగి 40 సంవస్తారాల నుండి కొనసాగుతున్న దని అన్నారు. ఈ ఏజెన్సీ నిర్వహకులు గోవింద చౌదరీ వారు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ఆన్లైన్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని, సీలిండర్ తీసుకున్నప్పుడు మొత్తం ధర చెల్లించి తీసుకోవాలని అన్నారు. 48 గంటల లోపు తిరిగి మీ యొక్క బ్యాంక్ ఖాతాలో మీరు చెల్లించిన డబ్బులు జమ అవుతాయని అన్నారు. ఈ ఉచిత గ్యాస్ సీలిండర్ పొందడానికి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా అలాగే బ్యాంక్ ఖాతాకు మీయొక్క ఆధార్ కార్డ్, మొబైల్ నంబర్ లింకు కలిగియుండాలని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో. మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ టి.ఎస్ చేతన్, ఆర్ డి ఓ మహేష్, జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, గ్యాస్ ఏజెన్సీ గోవింద చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# పులికనుమ పైప్ లైన్ లీకేజీ పనులను వెంటనే ప్రారంభించాలి

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

కర్నూలు నవంబర్ 1(ఆంధ్రపత్రిక): కోసిగి మండల పరిధిలోని సాతనూర్ గ్రామం పొలాల్లో పులికనమ పైప్ లైన్ లీకేజీ వల్ల పగిలిపోయిన పైప్ లైన్ ను వెంటనే పూర్తి చేయాలని తుంగభద్ర నదిలో దాదాపు లక్షల్లో క్యూసెక్కులు సాగునీరు వృధాగా దిగువన వైపు వెళుతున్నాయని మరి అధికారులు అధికారి పార్టీ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అధికారులు అధికారి పార్టీ నాయకులు ప్రజలు గురించి పట్టించుకోవడంలేదని ప్రజలు పంటలు ఎండిపోతున్నాయని ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు మాకెందుకులే అని ఓటు వేయడానికి ప్రజలు అవసరం ఇప్పుడు ప్రజల అవసరం లేదు కానీ అధికారులు అధికారి పార్టీ నాయకులు రైతులను దృష్టిలో పెట్టుకొని రైతులకు సాగునీరు ఇచ్చే విధంగా చూడాలని వెంటనే అధికారులు అధికార పార్టీ నాయకులు పులికనుమ ప్రాజెక్టు పైప్ లైన్ ను పరిశీలించి రైతులకు సాగునీరు అందించాలని అన్నారు.పులికనుమ ప్రాజెక్టు వాటర్ సౌకర్యం రైతులకు లేకుంటే పూర్తిగా రైతులు సాగు చేసుకున్న పంటలు నష్టపోతాయని పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.వెంకటేశ్వర్లు కోసిగి మండల కార్యదర్శి వీరేష్ పూజారి శ్రీనివాసులు గౌడ్ శుక్రవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులికనుమ ప్రాజెక్ట్ అధికారులు నిర్లక్ష్యం కారణంగా పైప్ లైన్ లీకేజీ అయ్యి దాదాపు 12 రోజులైనా ఇప్పటివరకు పులికనుమ



ప్రాజెక్టు పైప్ లైన్ వర్క్ చేపట్టలేదు మరి అధికారులు ఇప్పటికైనా వెంటనే స్పందించి పులికనుమ ప్రాజెక్టు పైప్ లైన్ పగిలిపోయిన పైప్ లైన్ ను బయటకు తీసి కొత్త పైపును ఫిటింగ్ చేయాలని చేసిన వెంటనే పులికనుమ ప్రాజెక్టుకు వాటర్ పంపింగ్ చేయాలని ఆయన అన్నారు.ఇప్పటివరకు ఏ అధికారులు గానీ ఏ కూటమి నాయకులు గానీ ఇప్పటివరకు ప్రాజెక్టు పైప్ లైన్ పరిశీలించడం జరగలేదని మరి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఇన్ డైరెక్ట్ గా పైప్ లైన్ దగ్గరికి వెళ్లి పగిలిపోయిన పైప్ లైన్ ను పరిశీలించడం జరిగిందని దాదాపు పులికనుమ ప్రాజెక్టు కింద 6000 వేల ఎకరాల వరకు పత్తి ఉల్లి మిరప వేరుశెనగ రైతులు వ్యవసాయ భూముల్లో సాగు చేసుకున్నారని మరి ఇప్పుడు పులికనుమ ప్రాజెక్ట్ పైప్ లైన్ పగిలిపోయిన పైప్ లైన్ ను పూర్తి చేయకపోతే రైతులు నష్టాలపాలవుతారని ఎందుకంటే తుంగభద్ర నది నుంచి పులికనుమ ప్రాజెక్టుకు వాటర్ పంపింగ్ చేస్తేనే రైతులకు పంటలు నష్టపోకుండా ఉంటాయని అన్నారు.పులికనుమ ప్రాజెక్టుకు ఇంతవరకు వాటర్ మీటర్ గేజ్ లెవెల్ రాలేదని అంటే వాటర్ పూర్తిగా నిండలేదని ఇప్పటివరకు పులికనుమ ప్రాజెక్టులో వాటర్ లెవెల్ చాలా తక్కువగా ఉన్నాయని మరి ఇదే టైంలో పులికనుమ ప్రాజెక్టు పైప్ లైన్ లీకేజీ వల్ల పగిలిపోవడం జరిగిందని మరి రైతులకు ఈ టైంలో సాగునీరు లేక నష్టాలు పాలవుతారని అన్నారు.పులికనుమ ప్రాజెక్టు పంప్ హౌస్ దగ్గర లో వోల్టేజ్ కారణంగా ఒకే మోటార్ ఆన్ చేసినారు ఒక మోటార్ తో ఎప్పుడు ప్రాజెక్టు నిండుతుందని రెండు మోటర్లు ఆన్ చేస్తేనే పులిగనమ ప్రాజెక్టు తొందర్లో వాటర్ లెవెల్ నిండే అవకాశం ఉంటుందని మరి అధికారులు వెంటనే స్పందించి రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాలని అన్నారు.తుంగభద్ర నది నుంచి వచ్చిన పైప్ లైన్ లీకేజీ వల్ల పగిలిపోయిన పైప్ లైన్ పనులను వెంటనే ప్రారంభించి అతి త్వరలోనే పులికనుమ ప్రాజెక్టుకు వాటర్ పంపింగ్ చేయాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు అరికట్టాలి

**కోసిగి మండలంలో బాలికల విద్యార్థులకు బాలికల హాస్టల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి**

**మహిళా విద్యార్థులను విద్యను అభ్యసించేలా అధికారులు చొరవ చూపాలి ఏఐఎస్ఎఫ్.....**

**ఏఐఎస్ఎఫ్ మహిళా కన్వీనర్ వరలక్ష్మి హిరోజ కో కన్వీనర్స్ రాజేశ్వరి అరుణమ్మ సంతోషమ్మ మేఘన అంజలి శిల్ప డిమాండ్**



**కర్నూలు నవంబర్ 1(ఆంధ్రపత్రిక) :** కోసిగి మండల కేంద్రమైన కోసిగిలోని శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు వారు మాట్లాడుతూ కోసిగి మండలం అక్షరాస్యత వెనకబడడానికి కారణం మహిళా విద్యార్థులను చదువు నివ్వకుండా చిన్నతనంలోనే విద్యార్థులకు బాల్య వివాహాలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే మహిళా విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం లేకపోవడంతో పదో తరగతి పూర్తయిన వెంటనే బాల్య వివాహాలు ద్వారా విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని మరోపక్క గ్రామాలు కరువు కాటకాలతో వలసలతో ఉపాధి లేక విద్యార్థుల తల్లిదండ్రులు అల్లాడిపోతున్నారని కోసిగి మండలంలో ప్రభుత్వ అధికారులు విద్యార్థులను వలసలు వెళ్లకుండా ఎలాంటి వలసల నివారణ చర్యలు చేపట్టలేదు అన్నారు.దాదాపు గ్రామాలలో 10.వ తరగతి చదువుతున్న విద్యార్థులు పదుల సంఖ్యలో వలసలు వెళ్ళిపోతున్నారని మరి ఇప్పటికైనా అధికారులు స్పందించి బాల్యవివాహాలు అరికట్టలి మహిళా విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రామాలల్లో సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేయాలని అక్షరాస్యతను పెంపొందించేలా గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రభుత్వ అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఈరమ్మ ప్రమీల రాణి తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# మోటార్లకు మరమ్మతులు



**హిందూపురం, నవంబర్ 1(ఆంధ్ర పత్రిక) :** తాగునీటి పథకం మోటార్లకు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు మరమ్మతులు చేయించడంలో బిజీబిజీగా ఉన్నారు. గొల్లపల్లి తాగునీటి పథకానికి సంబంధించి పలు మోటార్లు దెబ్బ తినడం నీటి సరఫరాల ఇబ్బందులు ఎదురవుతుం డటంతో మునిసిపల్ అధికారి బాలసుబ్రమ ణ్యం చొరవ తీసుకొని మరమ్మతులకు చర్యలు చేపట్టారు. మోటార్లను బెంగళూరు కు తరలించి మరమ్మతులు చేయిస్తున్నారు. మోటార్లు సిద్ధం చేసి పంపించడం ఆలస్యం అవుతుండటంతో సోమవారం బాలసుబ్రమణ్యంతో పాటు ఏ ఈ జనార్దన్లు బెంగళూరు వెళ్లి మరమ్మతులను పర్యవేక్షించారు. వెంటనే మోటార్లను సర్వైజ్ చేయాలని కోరారు. రెండు మూడు రోజుల్లో వాటిని అమర్చుతామని పట్టణంలో నీటి సమస్యకు పరిష్కారం చూపుతామని మునిసిపల్ అధికారులు పేర్కొన్నారు.

# అమరజీవి త్యాగఫలమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ



**హిందూపురం, నవంబర్ 1 ( ఆంధ్ర పత్రిక ) :** ఆంధ్రరాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలర్పించిన ఆ మహనీయుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలను స్మరించుకుంటూ పట్టణంలోని వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో వైస్సార్సీపీ సమన్వయ కర్త దీపిక ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎందరో మహనీయులు ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం కోసం అలుపెరుగని పోరాటం చేశారు. ఆ మహనీయుల సేవలను కూడా మనం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో దీపం-2 పథకాన్ని ప్రారంభించిన

# ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**మహిళలకు పొగ నుంచి విముక్తి కల్పించింది చంద్రబాబే**

**అధిక ధర గ్యాస్ నుంచి కూటమి ప్రభుత్వమే రూ.22 వేల కోట్లను భరించి పేద మహిళలకు ఆర్థిక భారం తగ్గించింది**



**పుట్టపర్తి, నవంబర్ 01 (ఆంధ్రపత్రిక):** గతంలో కట్టెల పొయ్యిలతో ఇబ్బందులు పడుతున్న మహిళల ఇంటి ముంగిటకు గ్యాస్ సిలిండర్లు అందించి విముక్తి కల్పిం చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పేర్కొన్నారు.సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమం శుక్రవారం పుట్టపర్తిలో అట్టహాసంగా ప్రారంభమైంది.పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామంలో ఆర్డీఓ సువర్ణ అధ్యక్షతన ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పథకాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.తాజాగా గ్యాస్ బుక్ చేసుకున్న మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించారు.అనంతరం ఎనుములపల్లిలో ఆర్డీఓ తోపాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులు సాకల పూతప్ప,టైలర్ ఆనంద్ నివాసానికి వెళ్లి గ్యాస్ సిలిండర్లను లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ...గతంలో కట్టెల పొయ్యి పొగతో ఇబ్బంది పడుతున్న మహిళలకు దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్స్ అందించి మహిళలకు విముక్తి కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు దక్కుతుందన్నారు.అధిక ధరలతో ఇబ్బంది పడుతున్న మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందించి ఆర్థిక భారం నుంచి పేదలను గట్టెక్కించారని పేర్కొన్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం దీపావళి కానుకగా కూటమి ప్రభుత్వం ఈ ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తోందన్నారు.ఈ నియోజకవర్గంలో 83583 గ్యాస్ కనెక్షన్లకు ఈ పథకం ద్వారా ఏడాదికి 3 సిలిండర్లకు కలిపి 21 కోట్ల 92 లక్షల 79 వేల 999 ల ఖర్చవుతోందన్నారు.ప్రస్తుతం గ్యాస్ ధర 874.50 రూపాయల చొప్పున ప్రభుత్వ ధర ఉండగా,ఇందులో కేంద్రం 25 రూపాయలు ఇస్తోందని,851 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు.మీరు గ్యాస్ బుక్ చేసుకున్న 48 గంటల్లో మీ అకౌంట్లోకి నేరుగా జమ అవుతుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వివరించారు.మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా పేదలకు గతంలో ఇస్తున్న రూ.3000 పెన్షన్లకు 1000 లకు పెంపుతో నెలకు రూ.4000 లు ప్రతి లబ్ధిదారుని ఇంటికి వాలంటీర్ లేకుండా ఈ ప్రభుత్వం అందజేస్తోందని అన్నారు.మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ,మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద,పుట్టపర్తి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ శుభదాస్,ఎమ్మార్వో కళ్యాణ్,గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అమరేశ్వరి,రాజీవ్ దేవ్,సివిల్ సప్లై అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో వైభవంగా కేదారేశ్వర గౌరీ వ్రతం నోములు

కల్లూరు, నవంబర్ 1:- (ఆంధ్ర పత్రిక):-పులిచెర్ల మండలం జాంద్రపేట శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయం, దేవళంపేట శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం కల్లూరు చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో దీపావళి సందర్భంగా మహిళలు కేదారి గౌరీ వ్రతం నోములు నోచుకున్నారు. ఆయా ఆలయాల్లో స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు .

# వెంకట సుబ్రహ్మణ్యంకు వైవీయూ డాక్టరేట్



**కడప నవంబర్ 01(ఆంధ్రపత్రిక):** యోగి వేమన విశ్వవిద్యాలయం అనువర్తిత గణిత శాస్త్ర పరిశోధకుడు పరాల వెంకట సుబ్రహ్మణ్యంకు అనువర్తిత గణిత శాస్త్ర (అప్లైడ్ మ్యాథ్స్)విభాగంలో విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రధానం చేసింది. ప్రొఫెసర్ జి.కాత్యాయని పర్యవేక్షణలో అప్లైడ్ మ్యాథ్స్ లో "కన్వెక్టివ్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ ఫ్లో ఆఫ్ నానోఫ్లూయిడ్స్"అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆయనకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ప్రొఫెసర్ కె ఎస్ వి కృష్ణారావు ప్రకటించారు. పరాల వెంకట సుబ్రహ్మణ్యం యమ్.ఎస్.సి గణిత శాస్త్రం ఆంధ్ర యూని వర్సిటీలో చదివి రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష స్లెట్ క్వాలిఫై అయ్యారు.ఈ పరిశో ధన ఆటోమొబైల్ పరిశ్రమ, రసాయన పరిశ్రమ ముడిచమురు శుద్ధీకరణలో అనేక అనువర్తనాలను (ఉపయోగాలు) కలిగి ఉన్నది. పరాల వెంకటసుబ్రహ్మణ్యం రాసిన పరిశోధన వ్యాసాలు పలు జాతీయ జర్నల్స్లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ పొందిన ఈయనను వైవీయూ వీసీ ఆచార్య కె.కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య. పి.పద్మ,ప్రధానాచార్యులు ఎస్.రఘునాథరెడ్డి, అనువర్తిత గణిత శాస్త్ర ఆచార్యులు, డా"పి.సరిత సంచాలకులు, ప్రజా సంబంధాల విభాగం, పరిశోధకులు,విద్యార్థులు, మిత్రులు అభినందించారు.

# యాభై ఏళ్ల పిడిఎస్యు విద్యార్థి ఉద్యమం చారిత్రాత్మకం



**కడప నవంబర్ 01(ఆంధ్రపత్రిక):** 50 ఏండ్ల ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ఉద్యమం చారిత్రాత్మకమని 5న విజయవాడలో ఎంబీబీకే భవన్ జరిగే అర్థ శతాబ్దోత్సవ సభను జయప్రదం చేయాలని అపుష్మా జిల్లా అధ్యక్షుడు,బాల వికాస్ పాఠశాల డైరెక్టర్ బి.గంగయ్య గోడ పత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ విజయవాడలో నవంబర్ 5న ఎంబీవికే భవన్ జరుగు పిడియస్ యు 50 ఏళ్ల అర్థ శతాబ్దిఉత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు విద్యార్థి లోకం అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని అన్నారు ఈకార్యక్రమంలో పిడియస్ యు నగరనాయకులు ముబారక్ భాషా, వంశీరెడ్డి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు

# డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆధ్వర్యంలో జాబ్ మేళకు మంచి స్పందన

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి**



**మైదుకూరు నవంబర్1 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, సీడాప్ మరియు డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆధ్వర్యంలో నవంబర్ 1న జాబ్ మేళాను గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించ బడినది. ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధి కల్పనా అధికారి సురేష్ కుమార్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నారాయణరెడ్డి హాజరయ్యారు.జిల్లా ఉపాధి కల్పనా అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతు జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, తమ గ్రామాలలోనే ఉద్యోగాలు కావాలని మరియు తక్కువ జీతం అని నిరుత్సాః పడవలసిన అవసరం లేదని ప్రారంభంలో కొన్ని ఒడిదుడుకులను తట్టుకొని అపార అనుభవాన్ని సంపాదించిన తర్వాత మంచి జీతభత్యాలతో పాటు హెూదా కూడా లభిస్తుంది అని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి జాబ్ మేళాలు ప్రతి నెల జిల్లాలోని ప్రతి ఒక్క నియోజకవర్గం లో జరుగుతుంది కనుక ఉద్యోగార్థులు మొదట స్కిల్ హబ్ నిర్వహించే వివిధ సర్టిఫికెట్ కోర్సులలో సరి అయిన శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు అవకాశాలు మెండుగా ఉన్నాయని కనుక అందుబాటులో ఉన్నటువంటి వివిధ రకాల కోర్సులను నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం చాలా అవసరమని అని వివరించారు. ఈ కార్యక్రమానికి డైకిన్ ప్రతినిధి హరి ప్రసాద్, కీర్తన ఫైనాన్స్ ప్రతినిధి ఉగ్ర నరసింహులు మరియు టోరా టెక్నాలజీస్ సంస్థల అధికారులు హాజరయ్యారని ఆయన వివరించారు. ఈ జాబు మేళ కార్యక్రమానికి నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు.

# నేత్రదాతల కుటుంబం సభ్యుల దాతృత్వం వెల కట్టలేనిది

**మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ వైయస్ ప్రమీలమ్మ కి జ్ఞాపిక అందజేసిన వైయస్ జగన్**



**పులివెందుల నవంబర్1 (ఆంధ్ర పత్రిక):** పులివెందుల మునిసిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ వైయస్ ప్రమీలమ్మ కి ఆమె తల్లి, నేత్రదాత చవ్వా వేదామని జ్ఞాపిక అందజేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఈ మధ్య కాలంలో చవ్వా వేదామని మరణించడంతో ఆమె కుమార్తె మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ వైయస్ ప్రమీలమ్మ, అల్లుడు మునిసిపల్ ఇన్ ఛార్జ్ వైయస్ మనోహర్రెడ్డి లు నేత్ర దానానికి అంగీకరించి స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో వేదామని కళ్ళు దానం చేయడం అభినందనీయం అని ఈ ప్రపంచాన్ని చూడలేక అవస్థలుపడుతున్న అంధుల కు చూపు రావాలి అంటే మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా మాత్రమే సాధ్యం అని అలాంటి బృహత్కార్యానికి సహకరిస్తున్న ప్రతి నేత్రదాత కుటుంబ సభ్యుల దాతృత్వం వెల కట్టలేనిది అని వైయస్ ప్రమీలమ్మ కి వైయస్ జగన్, కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, మునిసిపల్ ఇన్ ఛార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా జ్ఞాపిక అందజేసి కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఇలాంటి పుణ్య కార్యాన్ని నిర్వహిస్తున్న నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు, టెక్నీషియన్ హరీష్ లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకురాలు అనిత,రోడ్లు భవనాల శాఖ డి ఈ ఈ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధర ఇవ్వాలని రాస్తారోకో



కర్నూలు నవంబర్ 1(ఆంధ్రపత్రిక): ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వ్యాపారస్తుల సిండికేట్ అరికట్టాలని మార్కెట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు.ఈరోజు సుందరయ్య సర్కిల్లో ఉల్లి రైతుల చేత రాస్తారోకో జరిగినది.ఉదయం 10:00 గంటలకు ప్రారంభమైన రాస్తారోకో సుమారు గంటన్నర సేపు అటూ ఇటూ పోయే వాహనాలను ఆపి రోడ్డును దిగ్బంధనం చేశారు.ఉల్లి పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని వ్యాపారస్తుల సిండికేట్ అరికట్టాలని ఉల్లి రైతుల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలని జాయింట్ కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకోవాలని ఏపీ రైతు సంఘం వర్ధిల్లాలని రైతుల ఐక్యత వర్ధిల్లాలని గిట్టుబాటు ధర ఇచ్చేవరకు పోరాడుతామని పెద్ద ఎత్తున నినదించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.రాజశేఖర్ టి.రాముడు గురు శేఖర్ అబ్దుల్లా రంగప్ప వి.వెంకటేశ్వర్లు హుస్సేన్ భాష సుధాకర్ జి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగినది.ఈ సందర్భంగా జి.రామకృష్ణ మాట్లాడుతూ 10 రోజులుగా ఉల్లి మార్కెట్లో ధరలు పూర్తిస్థాయిలో పడిపోయినాయని రెండు లాట్లు మాత్రం హైయెస్ట్ చూపించి మిగతా 80% ఉల్లి ఉత్పత్తులను అత్యంత ధర తక్కువతో కొనుగోలు చేస్తున్నారని దీనికి కారణం మార్కెట్ యార్డ్ లో వ్యాపారస్తులు అందరూ సిండికేట్ కావడమే కారణమని ఆయన తీవ్రంగా ఆరోపించారు.సిండికేట్ కావడానికి అధికారులు అండదండలు పుష్కలంగా ఉన్నాయని ఈ విషయమై జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన ఏ మాత్రం ఫలితం లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కర్నూలు జిల్లాలో 6 లక్షల ఎకరాల భూమి ఉల్లి పంట సాగు అవుతుందని మరి దక్షిణాది రాష్ట్రాల్లోనే అత్యధికంగా మహారాష్ట్రలోని పూణే తర్వాత అత్యధికంగా మన కర్నూలు జిల్లాలోని పంట సాగవుతుందని ఆయన తెలిపారు.కర్నూలు జిల్లాలోని ఉల్లి పంటకు ధర లేకపోవడం మరొక కారణం మార్కెట్లో పూణే ఉల్లిగడ్డలు పెట్టడం వలన ధర పడిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని పూణే ఉల్లిగడ్డలు నాణ్యంగా ఉంటాయి ఎక్కువ రోజులు వస్తాయని కాబట్టి వినియోగదారులు వాటిని ఎక్కువ కొనుగోలు చేసే అవకాశం ఉందని ఫలితంగా కర్నూలు జిల్లాలో పంట పండిన ఉల్లిని తక్కువ ధరకు కొనుగోలు చేసేటటువంటి అవకాశం ఉందని దీనిని అరికట్టాలని కర్నూలు వ్యవసాయ మార్కెట్ కేవలం రైతుల కోసం అనే వ్యాపారస్తుల కోసం కాదని అనేకసార్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన వారి యొక్క స్వలాభం కోసం పూణే ఉల్లిగడ్డలకు అనుమతిస్తున్నారని దీని వలన ఎక్కువ రేటు పలుకుతుందని నమ్మబలికి రాష్ట్రాలలో వివిధ ప్రాంతాల నుండి వ్యాపారస్తులు పాల్గొంటారని చెప్పారు.కానీ ఆచరణలో అందరూ సిండికేట్ గా మారి రైతును గొంతు కోసేటటువంటి పరిస్థితి ఉందని మార్కెట్ యార్డ్ లో పరిస్థితి మారకపోతే ఉల్లి పండించే రైతులు ఉల్లికి దూరమయ్యేటటువంటి అవకాశం ఏర్పడుతుందని ఇప్పటికైనా జాయింట్ కలెక్టర్, కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకొని విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జి.సింగవరం సురేష్ మిన్నళ్ల ఉల్చాల సావాది మద్దిలేటి కృష్ణ మార్కాపురం ఆంజనేయులు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంపద సృష్టించడం సజావుగా పథకాలు అమలు చేయడం ఒక చంద్రబాబుకే సాధ్యం

### హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి. కె. పార్థసారథి



**హిందూపురం, నవంబర్ 1 (ఆంధ్ర పత్రిక):** ప్రభుత్వ గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం మహిళల కళ్ళల్లో ఆనందం నింపుతుందని హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బి.కె పార్థసారథి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో జరిగిన వంటగ్యాస్ సిలిండర్ పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్లమెంట్ సభ్యుడు బికే పార్థసారథి హాజరయ్యారు. రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో మహిళల సమక్షంలో జ్యోతి ప్రజ్వల గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలోఎంపీ బి.కె పార్థసారథి మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ ఇచ్చిన హామీల్లో భాగంగా దీపం నెంబర్ 2 పథకం ఒకటన్నారు. (ఉచిత గ్యాస్ సిలిండర్) సీఎం నారా చంద్రబాబు నాయుడ ఎంతో దృఢ సంకల్పంతో దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారని ఈ పథకం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో దీపం పథకం ప్రవేశపెట్టి అర్హులందరికీ గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వంలో ఆ పథకాన్ని రద్దు చేయడంతో మహిళలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తిరిగి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో దీపం 2 పథకం కింద సంవత్సరానికి3 సిలిండర్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.అర్హత గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు, సిఎస్డిటి హారిక,నాయకులు అంజినప్ప, డిఈ రమేష్, బేవనహళ్లి ఆనంద్, పరిమళ,రాఘవేంద్ర, నెట్టప్పతో పాటు రెవెన్యూ అధికారులు,తెలుగుదేశం నాయకులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**బుక్కపట్నం, నవంబర్,01.(ఆంధ్రపత్రిక):** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.బుక్కపట్నం మండలం కృష్ణాపురం, యదాలంక పల్లి,మారాల,పాముదుర్తి,గూనిపల్లి, సిద్దారాంపురం,జానకాంపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేపట్టారు.ఎమ్మెల్యే తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు మాసాల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చి మాట నిలుపుకున్న ప్రభుత్వం అన్నారు.ఎన్నికలకు ముందు గత ప్రభుత్వంలో ఉన్న మూడు వేల రూపాయల పెన్షన్ ను మరో 1000 లకు అదనంగా పెంచి రూ.4000 లు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.జగన్ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేసి ప్రజల ఆస్తులను కాపాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.పుట్టపర్తి నియోజకవర్గంలో 20 కోట్లతో అన్ని పంచాయతీల్లో సిసి రోడ్లు నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బుక్కపట్నం తహసిల్దార్ ఎంపీడీవో ఇతర ప్రభుత్వ అధికారులు మండల టిడిపి బిజెపి జనసేన కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే మనిషికి తగిన గుర్తింపు

### డైట్ కళాశాలను సందర్శించిన

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.



**బుక్కపట్నం, నవంబర్01 (ఆంధ్రపత్రిక):** విద్యతోనే ప్రతి మనిషికి సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బుక్కపట్నం మండలానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వ డైట్ కళాశాలను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి సందర్శించారు. అక్కడికి విచ్చేసిన ఎమ్మెల్యే కి,మాజీ మంత్రికి డైట్ కళాశాల విద్యార్థులు,డైట్ కళాశాల సిబ్బంది అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూజీవితంలో మనిషి బాగా రాణించాలంటే విద్య ఒక్కటే మార్గమన్నారు.డైట్ కళాశాల విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకుంటే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాన్ని సులువుగా పొందవచ్చని తెలిపారు. తరగతి గదిలో ఉన్న విద్యార్థులు చప్పట్లతో ఎమ్మెల్యేని అభినందించారు.ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రామకృష్ణ,డైట్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రెండు స్కూటర్లు ఢీ ఒకరికి గాయాలు



**చౌడేపల్లి, నవంబర్01(ఆంధ్రపత్రిక) :** రెండు స్కూటర్లు ఢీకొని ఒకరికి గాయాలైన సంఘటన చౌడేపల్లి లో శుక్రవారం చోటుచేసుకుంది. చౌడేపల్లి, పుంగనూరు ప్రధాన రహదారిలో పీలేరు వద్ద ఎదురుగా వస్తున్న రెండు స్కూటర్లు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో పలమనేరు మండలం గుండ్లపల్లి కి చెందిన భాను ప్రకాష్, సుజాతలకు గాయాలయ్యా యి. గాయపడ్డ వీరిని 108లో సిబ్బంది గణేష్, ఈశ్వరులు, ప్రథమ చికిత్స అందించి మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో భాను ప్రకాష్ పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయాకు సిఫారసు చేశారు.

# రాజుల కండ్రిగలు గడ్డివాము దగ్ధం



ఏర్పేడు, నవంబర్ 1 (ఆంధ్ర పత్రిక) : మడి బాక గ్రామపంచాయతీ పరిధిలోని రాజులకండ్రిగ గ్రామంలో దీపావళిని పురస్కరించుకొని పిల్లలు టపాకాయలు కాల్చడం వల్ల గడ్డివాము దగ్ధమైందని సర్పంచ్ కడివల్ల చెంగల్ రాజు ఈ సందర్భంగా తెలియజేశారు. చనిపోవడంమరియు గడ్డి వాము తగిలిపోవడం చాలా బాధాకరం అన్నారు. అతనకు ప్రభుత్వం తరఫున న్యాయం చేయాలని కొనియాడారు. సర్పంచ్ మరియు స్థానికులు గుండ్రాజు సుధాకర్ రాజు, రాజశేఖర్ రాజు,మడిబాక పంచాయతీ టీడీపీ క్లస్టర్ మరియు ఇన్ ఛార్జ్ గుండ్రాజు మురళి రాజు,మధుసూదరాజు, విక్రమ రాజు, జగదాభి మునిశేఖర్ రాజు దగ్గరుండి మంటలను అదుపు చేశారు.

# బీసీ హాస్టల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు..



**రేణిగుంట, నవంబర్ 1(ఆంధ్ర పత్రిక):** రేణిగుంట బీసీ హాస్టలు నందు జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేలను స్మరించుకుంటూ ఆటపాటలతో దీపావళి వేడుకలు ఘనంగా జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు నిర్వహించారు. రేణిగుంట బీసీ హాస్టల్ నందు విద్యార్థులతో కలిసి ఆటపాటలతో దీపాలు వెలిగించి దీపావళి పండుగను ఉత్సాహంగా, ఉల్లాసంగా, విజ్ఞానదాయకంగా జరుపుకోవడం జరిగింది. ఈ సంబరంలో వుయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ తహసున్నీసా బేగం ప్రారంభిస్తూ" దీపావళి పండుగను జ్ఞాన సంపద పొందే పండుగగా జరపడం ఆనందంగాఉంద" ని తెలిపారు. హాస్టల్ పిల్లలతో పాటు దీపావళి సంబరంలో పాలుపంచుకున్న దీపాలను వెలిగించడంతో ప్రారంభం అయింది. అణగారిన జీవితాల్లో " అక్షరధారి పొద్దు పొడిచెను చదువుల జెండగా మారి " స్ఫూర్తిదాయకమైన జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే మహనీయుల స్మరిస్తూ గీతాన్ని ఆలపించారు. కబడ్డీ ,క్విజ్ ,జానపద గీతాలాపన,అత్యాక్షరి ,నృత్యాలు తో అందరూ కలిసి ఉల్లాసంగా పాల్గొన్నారు.

రేణిగుంట పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు జబ్బర్ మాట్లాడుతూ " బుద్ధుడు తిరిగి రాజ్యానికి వస్తున్నప్పుడు ప్రజలందరూ దీపాలతో ఆహ్వానం పలుకుతూ పండగ చేసుకున్న సందర్భం దీపావళి అయిందని, అదేవిధంగా శాంతి ,సహనం ,ధర్మం పద్ధతిలో ఆచరించాలని , ఉన్మాదం కూడదని తెలియజేశారు. క్విజ్ మాస్టారుగా బీటెక్ విద్యార్థి సునీల్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు ఈశ్వరి, జయలక్ష్మి, నూర్జహాన్, మైక్రో బయాలజీ ప్రొఫెసర్ వెంకటేశ్వరులు, ప్రజానాట్యమండలి శెల్వరాజు,గిరిజన సంఘం హరినాథ్వార్డెన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.సంధాన కర్తగా వ్యవహరించింది ఓ వెంకట రమణ. టపాకాయలు కాల్చి లేదు. విద్యార్థికి ఒకటి చొప్పున కాకరొత్తులతో వెలుగును పంచారు.

# డోన్‌ను అభివృద్ధిలో రూపు రేఖలు మారుస్తాం



డోన్ నవంబర్ 1 (ఆంధ్ర పత్రిక): నంద్యాల జిల్లా డోన్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచి రూపురేఖలను మారుస్తామని మాజీ కేంద్రమంత్రి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో దూసుకు పోతుందని ఆయన అన్నారు. డోన్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు 160 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపామని నిధులు మంజూరైన వెంటనే పనులు చేపట్టి డోను రూపురేఖలు మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో నరకయాతన అనుభవించారని అన్నారు. జగన్ ప్రభుత్వం పై విసిగి వేసారిన ప్రజలు గత ఎన్నికల్లో తన గుణపాఠం నేర్పారని తెలిపారు. చంద్రబాబు వై నమ్మకంతో కూటం ప్రభుత్వానికి పట్టం కట్టారని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను చంద్రబాబు నాయుడు సూపర్ సెక్స్ పథకాలను అమలు చేసే దిశగా పయనిస్తున్నారని కోట్ల తెలిపారు. గత ఐదేళ్లపాటు నిర్వీర్యామైన పల్లె సీమలు నేడు ప్రగతివైపు గ్రామాలు పరుగులు తీస్తున్నాయని కోట్ల తెలిపారు.

### పోలీసులపై నిందలు వేస్తే సహించం

### భూకబ్జాలను వెలికి తీస్తాం

### డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి

పోలీసులపై నిందలు మంచిది పద్ధతి కాదు: నంద్యాల జిల్లా డోన్ సబ్ డివిజన్ పోలీసుల పనితీరు మెరుగ్గా ఉందని, అయితే ఇటీవల కొంతమంది పోలీసుల పనితీరుపై నిందలు వేయడం సమంజసం కాదని ఆయన కోట్ల స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలకతీతంగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా సరే చట్టప్రకారమే చర్యలు తీసుకుంటున్నారని, అయితే కొంతమంది పోలీసుల పనితీరుపై దుష్ప్ర చారం చేయడం మానుకోవాలని కోట్ల హితవు పలికారు. కుల మతాలకతీతంగా అందరికీ న్యాయం చేయాలని, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే కోట్ల ప్రకాశ్ రెడ్డి తెలిపారు.

భూకబ్జాలపై విచారణ జరిపిస్తాం: గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎక్కడా లేనటువంటి భూకబ్జాలు డోన్ లో జరిగాయని, కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను అప్పనంగా కాజేశారని ఎమ్మెల్యే కోట్ల ఆరోపించారు. డోన్ మండలంలోని కొత్తపల్లి నుండి జగదుర్తి గ్రామం వరకు జరిగిన భూకబ్జాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు.

# పేదలకు వరం.. దీపం పథకం : డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య





డోన్ ,నవంబర్ 1,(ఆంధ్ర పత్రిక): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన దీపం పథకం నిరుపేదలకు ఓ వరమని మాజీ కేంద్రమంత్రి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా శుక్రవారం డోన్ పట్టణంలోని షాదీఖానాలో దీపం పథకాన్ని ప్రారంభించి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ లబ్ధిదారులు గ్యాస్ ఏజెన్సీ వారికి డబ్బులు చెల్లించిన 48 గంటల్లోపు లబ్ధిదారుని ఖాతాలో డబ్బు జమ అవుతుందని తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి హామీని నెరవేరుస్తామని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగమణి, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, కేడీసీఎంఎస్ మాజీ చైర్మన్ లక్కసాగరం లక్ష్మిరెడ్డి, ఏఎస్ఓ రవిబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోట్రీ కే ఫణిరాజ్, వలసల రామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టీ ఇ కేశన్న గౌడ్,సుధీష్ రాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్, దేశం నాయకులు .మల్లి రమణ, టి కేశవయ్య గౌడ్ , మాజీ ఎంపీపీ శేష పని గౌడ్, ఓబులాపురం శేషిరెడ్డి , ,శీలం భాస్కర నాయుడు, , ఎరుకలచెరువు శివ, ఓం ప్రకాష్,, బీజేపీ నాయకులు వడ్డే మహారాజ్, జనసేన నాయకులు , ఆలా మోహన్ రెడ్డి, బ్రహ్మం, భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు విజయ్ కుమార్ , ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యురేనియం తవ్వకాలు నిలిపివేయాలని గ్రామ పంచాయితీలు తీర్మానం

### పి కోటకొండ గ్రామంలో రహదారుల స్వీయ నిర్బంధం చేసిన గ్రామ ప్రజలు



**దేవనకొండ నవంబర్01 (ఆంధ్రపత్రిక):** యురేనియం తవ్వకాలపై దేవనకొండ మండలంలో తీవ్ర ఉత్కంఠ పరిస్థితి నెలకొంది. కప్పట్రాళ్ల పి కోటకొండ ఈదుల దేవర బండపల్లె బేతపల్లె చెల్లెల చెల్లిమెల,బండగట్టు,నెల్లిబండ, జిల్లెలబు దుకల,దుప్పనగుర్తి, గ్రామాలు కప్పట్రాళ్ల సమీపంలోని చెన్నకేశవ స్వామి దేవాలయము నందు స్వచ్ఛందంగా గ్రామసభలు ఏర్పాటు చేసుకొని యురేనియం తవ్వకాలను నిలిపివేయాలని గ్రామపంచాయతీ లు తీర్మానం చేశారు. కడప, జిల్లాలోని మాజీ సియం దివంగత వైస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో యురేనియం కేంద్ర కర్మాగారం నెలకొల్పారు. వేములవాడ మండలంలోని యురేనియం ఏడు గ్రామాలు కేకే కొట్టాల కణంపల్లి మబ్బు చింతలపల్లె రాచకుంటపల్లె తుమ్మలపల్లె భూమయ్య గారి పల్లె తుమ్మలచెరువు గ్రామాలలో 13 సంవత్సరాల నుండి తవ్వకాలు జరపడం జరుగుతున్నది. తవ్వకాలు మొదలైనప్పటినుండియం యురేనియం ముడి సరుకును శుద్ధిచేసిన కలుషితం నీరు భూగర్భంలో చేరి భూగర్భ జలాలు కలుషితమై అక్కడున్న ప్రజలకు శరీరం లో దురద, కెన్సర్, మహిళలకు గర్భం దాల్చక, రైతులు వేసుకున్న పంటలు పండక చేసుకున్న అప్పులు తీర్చలేక భూమిలో మొక్క కూడా మొలవక భూమి అంతయు విషతుల్యం అయినందువల్లనే



ప్రభుత్వాలు ప్రజలకు మోసపూరిత ప్రకటనలు విని ప్రజలు విసుగొత్తే సంఘటనలను దేవనకొండ ప్రజలు యూట్యూబ్ ద్వారా వీక్షించి గుండెల్లో గుణపాలు దిగే పరిస్థితిని దాపరిస్తుందని. %ూ%. కోటకొండ గ్రామంలోకి రాకుండా స్వీయా నిర్బంధం కూడా చేశారు. దేవనకొండ మండలం అంటే ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఫ్యాక్షనిస్టు కు మారుపేరుగా పేరుగాంచింది. ఆ ఫ్యాక్షనిస్టు కోరల్లో నుండి విముక్తి చెంది గత అయిదారేళ్లలో ప్రజలంతా వ్యవసాయంపై మక్కువ చూపి హార్టికల్చర్, ఉద్యావన పంటల పై దృష్టి సారించి పంటలు పండించుకుంటూ ప్రశాంత జీవనం కొనసాగిస్తున్న తరుణంలో కప్పట్రాళ్ల రిజర్వాయర్ లోని 6.8 హెక్టార్ల విస్తీర్ణంలో గ్రానైట్ ఉందని ప్రజలకు తప్పుడు సమాచారం తో గత ఐదేళ్ల క్రితమే 68 బోర్లు వేయించడం జరిగిందని.కానీ ప్రస్తుతం 15 రోజుల నుండి యురోనియం కోసం కేంద్రంఅనుమతి ఇచ్చిందంటూ సమాచారంతో ప్రజలు అప్రమత్తమై శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం నందు యురేనియం బాధిత గ్రామాల ప్రజలందరూ సుమారుగా 3,000 మంది ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం పై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. యురేనియం తవ్వకాలు నిలిపివేయకపోతే ఉద్యమ కార్యాచరణ మొదలవుతుందని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో యురేనియం భాధిత గ్రామాల ప్రజలు వేల సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# దీపం పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందచేత.

### మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందచేసిన పీలేరు శాసనసభ్యులు - నల్లారి



పీలేరు, నవంబర్ 01 ( ఆంధ్ర పత్రిక ) : అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం పంచాయతీ కార్యాలయంలో దీపావళి పండుగ కానుకగా ఎం.ఎల్.ఎ కిషోర్ కుమార్ రెడ్డి కూటమి పార్టీ శ్రేణులు,అధికారులతో మహిళలకు గ్యాస్ సిలిండర్లు అందజేశారు. పీలేరు రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కూటమి ప్రభుత్వం అడుగులేస్తుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ నాడు మహిళలు కట్టెల పొయ్యి కష్టాలు తొలగించడానికి "దీపం పథకం"కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించింది చంద్రబాబేనని, నేడు పెరిగిన గ్యాస్ సిలిండర్ల ధరల నుంచి మహిళలకు ఊరట కల్పించాలన్న లక్ష్యంతో ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందించడానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. దీపం-2 పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా అందించనుందని. మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు సంబంధిత అధికారులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గంగాభవానికి రాహుకాల అభిషేకం



చౌడేపల్లి,నవంబర్01(ఆంధ్రపత్రిక) శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో నిర్వహించిన రాహుకాల అభిషేకానికి విశేష స్పందన లభించింది. తెల్లవారుజామునే ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో విశేష అభిషేకము అలంకరణ గావించారు. అనంతరం రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో అమ్మవారికి రాహుకాల అభిషేకం నిర్వహించారు. అనంతరం పాత కళ్యాణకట్ట భవనంలో అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అన్నదానానికి పలమనేరు నవీన్ కుమార్, అతని మిత్ర బృందం కూరగాయలను విరాళంగా అందించారు. ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం, అధికార, అర్చక సిబ్బంది, భక్తులకు సేవలు అందించారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి పింఛను అందజేత



**చౌడేపల్లి, నవంబర్ 01(ఆంధ్రపత్రిక):** అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తికి 100 కిలోమీటర్లు వెళ్లి పింఛను అందించిన, సంఘటన చౌడేపల్లిలో చోటుచేసుకుంది. మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా, పింఛన్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆమిని గుంట పంచాయతీ నూనెముద్దనపల్లి కి చెందిన నరసింహులు, అనారోగ్యంతో తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో ఆమినిగుంట సచివాలయ అధికారులు గోవర్ధన్ ,గణేష్ లు 100 కిలోమీటర్లు దూరం వెళ్లి సిమ్స్ లో చికిత్స పొందుతున్న నరసింహులుకు ఎన్టీఆర్ భరోసా పింఛను మొత్తాన్ని అందించారు. కష్ట కాలంలో పింఛనును తన వద్దకు తీసుకువచ్చి ఇచ్చిన వారిద్దరినీ పలువురు అభినందించారు.

# తప్పు చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు

### నల్లారి. కిషోర్ కుమార్ రెడ్డి



పీలేరు, నవంబర్ 01 ( ఆంధ్ర పత్రిక ) : అన్నమయ్య జిల్లా పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గత పది రోజుల క్రితం ఇద్దరు విద్యార్థులు గంజాయి మత్తులో రైలు కింద పడి దుర్మరణం చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత చిన్న వయసులో మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవడం లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులకు మరోసారి సూచించారు. విధ్యారినీ, విధ్యారుల తల్లిదండ్రులు పిల్లల కాలేజీకి వెళ్తున్నారా, చదువు కొంటున్నారన్న అపనమ్మకాన్ని పక్కన పెట్టి వారి నడవడిక పై దృష్టి పెట్టాలని సూచించారు. పీలేరు నియోజకవర్గంలో శాంతిభద్రతలను కాపాడాలని, గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు విక్రయించిన, కొన్నా ఎంతటి వారినైనా సరే, ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని గుర్తు చేశారు.

# నేడు పులిచెర్లలో మామిడి రైతులకు అవగాహన సదస్సు



కల్లూరు, నవంబర్ 01(ఆంధ్రపత్రిక) : పులిచెర్ల ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు మామిడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఉద్యానవన శాఖ అధికారిణి సంతోషి కుమారి తెలిపారు

# ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేత..



రేణిగుంట, నవంబర్ 1,( ఆంధ్ర పత్రిక) : ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. చంద్రబాబు మాటిచ్చిన ప్రకారం దీపావళి పండుగ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా నుండి ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.. అందులో భాగంగానే శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రేణిగుంట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దీపం 2 అనే కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు అభ్యున్నతి కొరకు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. నేడు ఆ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా శ్రీకరం చుట్టారని అందులో భాగంగా నేడు రేణిగుంటలో టిడిపి బిజెపి పార్టీ నాయకులు సమక్షంలో ఈ కార్యక్రమం చేపట్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల తాసిల్దార్ శ్యామ్ ప్రసాద్, తెదేపా మండల అధ్యక్షుడు పట్టణ అధ్యక్షుడు.మరియు పలువురు టిడిపి , బిజెపి నాయకులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం



ఎమ్మిగనూరు, నవంబర్ 1 ,(ఆంధ్ర పత్రిక) : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశలవారీగా ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ముందడుగు వేస్తున్నారని వార్డు టిడిపి కౌన్సులర్ సరోజ. టిడిపి నాయకులు ఉప్పర రవికుమార్. వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎస్ఎంటి కాలనీలో భాస్కర్ ఏజెన్సీ ఏచ్

## టిడిపి కౌన్సులర్ దీపం 2 పథకం ప్రారంభం



పి గ్యాస్ లబ్ధిదారులైన ఇంద్రజా కు దీపం 2 పథకం కింద ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ సరోజ. తహసీల్దార్ శేషఫణి చేతుల మీదుగా ప్రారంభించారు. టిడిపి వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ దీపం 2 పథకం అమలు చేయడం ప్రజల ఆనందం వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధి కోసం అన్ని వార్డుల్లో పనులు చేపట్టారు. తెలుగు దేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఇందుకు వార్డులో అభివృద్ధి పనులే నిదర్శనంగా చెప్పొచ్చునన్నారు. తాహశీల్దార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత దీపం 2 పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అందరికి మేలు జరుగుతుందన్నారు. గతంలో గ్యాస్ కోరకు ఎలా బుకింగ్ చేశారో అదే మాదిరిగా బుకింగ్ చేసుకుంటే డెలివరీ ద్వారా పంపిణీ గ్యాస్ కంపెనీలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర ఏజెన్సీ నిర్వాహకులు రాజేంద్ర రెడ్డి. సిబ్బంది. టిడిపి నాయకులు. మహిళలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయాలతో కూటమి పాలన



ఎమ్మిగనూరు. తిరుపతి, నవంబర్ 1 ,(ఆంధ్ర పత్రిక) : పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలకే అధికారం చేపట్టిన నందమూరి తారక రామారావు ఆశయాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

## ఇంటికే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి

కూటమి పాలనను సాగిస్తున్నారని టిడిపి కౌన్సులర్లు వాహిద్. టిడిపి వార్డు ఇంచార్జి ఎస్ మహబూబ్ బాషా.మాజీ కౌన్సిలర్ మల్లికార్జున లు పేర్కొన్నారు. శుక్రవారం ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమం భాగంగా వివిధ 23. 16. 3 వ వార్డుల టిడిపి కౌన్సులర్లు. ఇన్చార్జిలు వృద్ధులకు వితంతువులకు. వికలాంగులకు వివిధ రకాల పింఛన్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనను అందిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను



దశలవారీగా అమలు చేస్తూ కూటమి ముందడుగు వేస్తున్నారు. పింఛన్ల. దీపం2 పథకం ఇచ్చిన హామీలు తూచి తప్పకుండా ప్రజలకు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మేక డోనా గ్రామంలో గ్రామ సచివాలయంలో

# పవన్ కళ్యాణ్ ఫోటోఆవిష్కణ

మంత్రాలయం ,నవంబర్ 1 ,(ఆంధ్ర పత్రిక) : జనసేన పార్టీ ఇన్చార్జి బి లక్ష్మణ , జనసేన పార్టీ మండల నాయకులు ఆలీ భాష , మల్లికార్జున ,సయ్యద్ , టిడిపి నాయకులు హాజర వలి , రాఘవ రెడ్డి , చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. రాష్ట్రంలోని అన్ని ఆఫీసులలో మరీ ముఖ్యంగా గ్రామ పంచాయతీలలో సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎన్ చంద్రబాబు నాయుడు ఫోటోతో పాటు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులుకె పవన్ కళ్యాణ్ ఫోటో కూడా పెట్టాలని మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ లక్ష్మన్న తెలిపారు.ఈ సందర్భంగా మంత్రాలయం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మణ ని జనసేన పార్టీ నాయకులు టిడిపి నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. తదనంతరం సచివాలయం సిబ్బందితో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ బి లక్ష్మణ , మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎన్ చంద్రబాబు నాయుడు , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కె పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా



సమర్థవంతంగా అమలుపరుస్తూ ఆంధ్ర ప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ముందుకు తీసుకెళ్తున్నారని లక్ష్మణ తెలిపారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ కూడా దీపావళి కానుకగా ఇవ్వడం జరిగిందని లక్ష్మణ తెలిపారు. శ్రీ కే పవన్ కళ్యాణ్ గ్రామాలను అభివృద్ధి పరచాలని ధ్యేయంగా గ్రామపంచాయతీలను బలోపేతం చేస్తున్నారని, డ్రైనేజీ వ్యవస్థని,సిసి రోడ్లను వేస్తూ గ్రామాలకు పూర్వ వైభవం తెస్తున్నారని లక్ష్మణ తెలిపారు. కే పవన్ కళ్యాణ్ కృషి వల్ల రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడినాయని, ప్రస్తుతం కే పవన్ కళ్యాణ్ కేంద్రంలో ప్రధానమంత్రి ని మరియు బిజెపి అగ్ర నాయకులను కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అభివృద్ధి కొరకు కేంద్రం నుంచి నిధులు మంజూరు చేయిస్తున్నారని ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధుల కొరత లేదని, ఎన్ నారా చంద్రబాబు నాయుడు మరియు కే పవన్ కళ్యాణ్ గ నాయకత్వంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని సువర్ణాంధ్రప్రదేశ్గా మారుస్తారని జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ బి లక్ష్మన్న తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలన్నీ ఒక్కొక్కటిగా ఒక్కొక్కటిగా అమలుపరుస్తున్నారని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి పోయిన పరిశ్రమలన్నిటిని మరల వెనక్కి రప్పించి పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను తీరుస్తారని తెలిపారు. ఈ సమావేశంలో వీరేష్,జార్జ్, హుసేని, నరసయ్య, జనసేన కార్యకర్తలు, టిడిపి కార్యకర్తలు, మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీల్ కుమార్

గూడూరు ,నవంబర్ 1 ,(ఆంధ్ర పత్రిక) : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడం జరుగుతుందని అందుకు ఉదాహరణ ఎన్నికైన వెంటనే పెన్షన్ హామీ ఇచ్చిన విధంగా పెంపుదల చేసి బకాయిలతో కలిపి పెన్షన్ దారులకు అందించామని నేటి నుండి మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితం పథకం అమలులోకి వస్తుందని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు . గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు తో కలిసి గూడూరు పట్టణంలోని ఒకటో వార్డులో పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు . ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ పెన్షన్ దారులకు నేరుగా పెన్షన్ వారి చేతికి అందించే అవకాశం కలగడం ఆనందంగా ఉందని పెన్షన్ దారులు కూడా వారి ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు . ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నామని గడిచిన ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఈ ఒకటవ వార్డులో ఒక అభివృద్ధి పని కూడా జరగలేదని విమర్శించారు . అర్హత కలిగి ఉండి పెన్షన్ రానివారు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని వచ్చే నెల ఒకటో తేదీ నుండి వారికి పెన్షన్ అందించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు . ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం కేటాయించడంతో పాటు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇల్లు నిర్మించుకునేందుకు నాలుగు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ సిబ్బంది, స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు .



## ఘనంగా టీడీపీ నాయకుడు జన్మదిన వేడుకలు

గూడూరు ,నవంబర్ 1 ,(ఆంధ్ర పత్రిక) : గూడూరు పట్టణంలోని వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న ఓం శ్రీ సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ నందు వృద్దులకుటీడీపీ పట్టణ కార్యదర్శి పేపళ్ల అమరయ్య నాయుడు పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు .అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గూడూరు శాసన సభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు సోమిశెట్టి చెంచురామయ్య, ఆరికట్ల మస్తాన్ నాయుడు, బయ్యా మోహన్ రావు, సరుపూరు వెంకటేశ్వర్లు నాయుడు, పచ్చ శ్రీనివాసులు, పులిమి శివకుమార్, రాంబాబు ,సద్దాం హుస్సేన్, యశ్వంత్ ,మోహన్ చౌదరి ,సందీప్ ,సునీల్, ఓం ప్రకాష్, వల్లం కొండ సతీష్ కుమార్ ,వల్లంకొండ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## టీటీడీ స్థానికాలయాల్లో ఘనంగా దీపావళి

తిరుపతి, నవంబర్ 1 ,(ఆంధ్ర పత్రిక) : తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం, శ్రీ కోదండరామస్వామివారి ఆలయాల్లో దీపావళి సందర్భంగా శాస్త్రోక్తంగా ఆస్థానం నిర్వహించారు. శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయ ప్రాంగణంలోని శ్రీ పుండరికవల్లి అమ్మవారి ఆలయం నుండి నూతన వస్త్రాలు, దీపాలు తీసుకువచ్చి బాలాలయంలోని స్వామివారికి సమర్పించారు. అనంతరం దీపావళి ఆస్థానం నిర్వహించారు. శ్రీ కోదండరామస్వామివారి ఆ లయంలో శ్రీ కోదండ రామస్వామివారి ఆలయంలో దీపావళి ఆస్థానం ఘనంగా నిర్వహించారు. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం నుండి నూతన వస్త్రాలు, దోశపడి, దీపాలు తీసుకువచ్చి శ్రీకోదండరామస్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా అమావాస్యనాడు ఆలయంలో నిర్వహించే సహస్ర కలశాభిషేకంసేవ, హనుమంత వాహనసేవను టిటిడి రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవోలు శ్రీమతి శాంతి, శ్రీమతి నాగరత్న, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ

చౌడేపల్లి,నవంబర్ 1 ,(ఆంధ్ర పత్రిక) : ఎన్డీఏ కూటమి తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ సిక్స్ లోని ఉచిత సిలిండర్ పథకాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ప్రారంభించారు.శుక్రవారం స్థానిక శబరీష్ గ్యాస్ ఏజెన్సీస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద సిలిండర్లను మహిళలకు పంపిణీ చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, సారధ్యంలో మరిన్ని పథకాలు ప్రవేశపడతారన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాసిల్దార్ హనుమంతు నాయక్, ప్రసంగిస్తూ మండలంలో 24 వేల మంది గ్యాస్ వినియోగదారులు ఉన్నారని, ఇప్పటివరకు దాదాపు 19 వేల మంది అర్హత పొందాలని మిగిలినవి అర్హత పొందుతారని ఏదైనా సందేహాలు ఉంటే తనకు తెలియజేయాలని కోరారు. శబరి గ్యాస్ ఏజెన్సీస్ అధినేత విజలాపురం మోహన్ బాబు, ప్రసంగిస్తూ. అర్హత గల వారందరికీ ప్రభుత్వం ప్రకటించిన ఉచిత గ్యాస్ సిలిండర్ వర్తిస్తుందన్నారు. గ్యాస్ వినియోగదారుల్లో ఎవరైనా మరణించి ఉంటే ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తో పాటు మరణ ధ్రువీకరణ, పత్రాన్ని తీసుకుని వస్తే వారి కుటుంబంలోని మరొకరికి మార్చడం జరుగుతుందని. అదేవిధంగా ఉచిత సిలిండర్ వర్తింప చేస్తామన్నారు. అనంతరం గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ వివరాలను వినియోగదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పూల చంద్రమౌళి, వేలూరు సుబ్రహ్మణ్యం, వెంకటరమణ,బోయకొండ సుబ్బు, ప్రభాకర్, మునిరాజా, కుమార్ రెడ్డి, టిడిపి సోషల్ మీడియా కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రెవిన్యూ అధికారులు, పాల్గొన్నారు.



## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా దీపావళి ఆస్థానం

తిరుమల, నవంబర్ 1 ,(ఆంధ్ర పత్రిక) :తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ అర్చకులు, తిరుమల జీయంగార్లు, టీటీడీ ఉన్నతాధికారుల సమక్షంలో బంగారువాకిలి చెంత ఆగమోక్తంగా ఆస్థాన వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో శ్రీ జె.శ్యామలరావు మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా దీపావళి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించిట్లు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్టు చెప్పారు. ఈ దీపావళి ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని ఈవో ఆకాంక్షించారు. శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన శ్రీ వేణుగోపాల దీక్షితులు మాట్లాడుతూ భక్తులందరికీ శ్రీవారి ఆశీస్సులు అందాలని కోరుతూ దీపావళి ఆస్థానం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూలమూర్తికి, ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరించారు. అంతకుముందు ఆలయంలో మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు నూతన పట్టు వస్త్రాలు సమర్పించి రూపాయి హారతి, ప్రత్యేక హారతులను నివేదించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని ఆలయ నాలుగు మాడ వీధులలో ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ ఆస్థానంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ప్రధాన అర్చకులు గోవిందరాజ దీక్షితులు, ఆగమ సలహాదారు రామకృష్ణ దీక్షితులు, ముఖ్య అర్చకులు కిరణ్ స్వామి, అడిషనల్ ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి, సివీఎస్వో శ్రీధర్, డెప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, పారు పత్తేదార్ బాల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకపిలేశ్వరాలయంలో కార్తీకమాస విశేష పూజ హెూమ మహెూత్సవాలు

### నవంబరు 2 నుంచి డిసెంబరు 1వ తేదీ వరకు

తిరుపతి, నవంబర్ 1 ,(ఆంధ్ర పత్రిక) :పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని లోకకల్యాణం కోసం తిరుపతిలోని శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో నవంబరు 2 నుంచి డిసెంబరు 1వ తేదీ వరకు నెల రోజుల పాటు విశేషపూజ హెూమ మహెూత్సవాలు జరుగనున్నాయి. నవంబరు 2వ తేదీన హెూమ మహెూత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ జరుగనుంది.నవంబరు 2 నుంచి 4వ తేదీ వరకు మొదటగా శ్రీగణపతిస్వామివారి హెూమం, నవంబరు 5 నుండి 7వ తేదీ వరకు శ్రీసుబ్రమణ్యస్వామివారి హెూమం, నవంబరు 8న శ్రీదక్షిణామూర్తి స్వామివారి హెూమం, నవంబరు 9న శ్రీ నవగ్రహ హెూమం జరుగనున్నాయి. అదేవిధంగా నవంబరు 10 నుంచి 18వ తేదీ వరకు శ్రీ కామాక్షి అమ్మవారిహెూమం(చండీహెూమం), నవంబరు 19 నుంచి 29వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారి హెూమం(రుద్రహెూమం), నవంబరు 30న శ్రీకాలభైరవ స్వామివారి హెూమం, డిసెంబరు 1న శ్రీచండికేశ్వరస్వామివారి హెూమం, త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు. గృహస్తులు (ఇద్దరు) రూ.500/- చెల్లించి ఒక రోజు హెూమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ హెూమాల్లో పాల్గొనే గృహస్తులు కచ్చితంగా సంప్రదాయ వస్త్రధారణలో రావాల్సి ఉంటుంది.ఈ హెూమాల్లో భాగంగా నవంబరు 7న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామివారి కల్యాణం, నవంబరు 29న మాస శివరాత్రి నాడు శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవం జరుగనున్నాయి.



**హెూమ మహెూత్సవాలకు విశేష ఆదరణ :**

శ్రీ కపిలేశ్వరాలయంలో టీటీడీ నిర్వహిస్తున్న హెూమ మహెూత్సవాలకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. 2012వ సంవత్సరంలో ఈ హెూమాలను టీటీడీ ప్రారంభించింది. ఈ హెూమాల్లో పాల్గొంటున్న భక్తుల సంఖ్య ప్రతి ఏడాదీ పెరుగుతోంది. ఈ హెూమాలను సొంతంగా చేయించుకోవాలంటే ఖర్చుతో కూడుకున్న పనికావడంతో భక్తుల సౌకర్యార్థం సామూహికంగా ఈ హెూమాలను టీటీడీ నిర్వహిస్తోంది.

## దీపం పథకం పంపిణి కార్యక్రమంలో రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం,తిరుపతి, నవంబర్ 1 ,(ఆంధ్ర పత్రిక) :మంత్రాలయం మండలంలో మాన్య శ్రీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రాలయం టౌన్ లోని సూపర్ సిక్స్ హామీలో భాగంగా ఈరోజు దీపం-2 పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిన కార్యక్రమంలో మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ,ఎమ్మార్వో రవి ,ఆర్ ఐ,మంత్రాలయం మాజీ జెడ్పిటిసి ఆర్.లక్ష్మయ్య , మంత్రాలయం టౌన్ నాయకులు వరదరాజు ,అశోక్ రెడ్డి , గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ బిబి జాను , మహమ్మద్ సలీం పాల్గొన్నారు. ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకూడదని వాళ్ల ఎదుగుదలకు మొదటి అడుగు వంట గదిలోనే పడాలని ఆ రోజు ఎన్నికల హామీగా నారా చంద్రబాబునాయుడు, మరియు పవన్ కళ్యాణ్ మహిళా సాధికారత కోసం వంట ఇంటిలోనే మార్పు రావాలని ఈ మహాశక్తి పథకానికి నాంది పలికారు అని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీ తిమ్మప్ప, ఎంపిటీసీ మేకల వెంకటేష్, చైర్మన్ నరసింహ, నరసింహ, రాజన్న,రాఘవేంద్ర, బీమన్నా, దాసు,మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అమర వీరుల స్ఫూర్తితో రాజీలేని పోరాటాలు

ఎమ్మిగనూరు, తిరుపతి, నవంబర్ 1 ,(ఆంధ్ర పత్రిక) : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అమర వీరుల స్ఫూర్తితో రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఎస్.రాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో %×ఖీఖ% జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కె.ప్రసాద్ అధ్యక్షతన గోదావరి లోయ ప్రతిఘటన పోరాట నిర్మిత భారత విప్లవోద్యమ రథసారథి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి,కామ్రేడ్ నీలం రామచంద్రయ్య వర్ధంతి అమరవీరుల సంస్మరణ సభ కార్యక్రమం జరిగింది. ముందుగాఅమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం,ఈ దేశ విముక్తి లక్ష్యంగా దోపిడి,పీడనలేని సమాజం కోసం, అర్ధవలస,అర్ధ భూస్వామ్య వ్యవస్థను అంతం చేసి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని తీసుకురావడానికి వేలాదిమంది విప్లవ యోధులు తమ ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు.విప్లవ యోధుల అమరత్వాన్ని స్మరించుకుంటూ హక్కుల సాధన కోసం కార్మిక కర్షకుల సమస్యల పరిష్కారం సమాయత్తం అయ్యేలా నవంబర్ 1 నుండి 9 వరకు ఉమ్మడి కర్నూలు జిల్లాలో పెద్ద ఎత్తున గ్రామ,గ్రామాన అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహిస్తున్నామన్నారు. అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు కామ్రేడ్ ఏసేపు, నాయకులు టి.స్వామిదాసు,నల్లన్న ,ఆనందు,రంగన్న, నరసింహులు,యాకోబు తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ కార్యకర్త హత్య బాధాకరం

### గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్

గూడూరు ,నవంబర్ 1 ,(ఆంధ్ర పత్రిక) : చిల్లకూరు మండలం కడివేడు గ్రామంలో హత్యకు గురై గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ లో ఉన్న టిడిపి కార్యకర్త వెంకటేష్ మృతదేహాన్ని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ , నాయకులు సందర్శించారు .కడివేడు గ్రామంలో హత్యకు గురైన టిడిపి కార్యకర్త వెంకటేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ లో ఉంచారు .ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ , టిడిపి నాయకులు మృతదేహాన్ని సందర్శించారు. ఎమ్మెల్యే వెంకటేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు .అలాగే ఇటీవల నాంచారం పేటలో హత్యకు గురైన టిడిపి కార్యకర్త ప్రసాద్ కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే అందించారు ఎమ్మెల్యే వెంట నాయకులు తానంకి నానాజీ ,పట్టాభి రెడ్డి ,ప్రవీణ్ రెడ్డి ,పాల్గొన్నారు .



## చెన్నూరులో పెన్షన్‌లు పంపిణీ

గూడూరు ,నవంబర్ 1 ,(ఆంధ్ర పత్రిక) : .గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు ప్రాంతంలో టీడీపీ మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ పెంచిన పెన్షన్ ఘనత చంద్రబాబు కే చెందు తుంద(ఓన్నారు. త్వరలోనే రాష్ట్రం లో టీడీపీ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటి అమలు చేస్తున్నారు అన్నారు. టిడిపి హయాంలో నే రాష్ట్ర భివృద్ధి జరుగుతుందన్నారు.మహిళల లు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోయరమాపు హేమంత్ రెడ్డి , శ్రీ కాంత్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



## శాస్త్రోక్తంగా కేదారి వ్రతం

చౌడేపల్లి,నవంబర్ 1 ,(ఆంధ్ర పత్రిక) : మండల వ్యాప్తంగా కేదారి నోముల వ్రతాన్ని భక్తులు వైభవంగా నిర్వహించారు. మండలంలోని లదిగం జలకన్టేశ్వరాలయం, పుదిపట్ల పంచలింగాల ఆలయం, స్థానిక మృత్యుంజయశ్వర స్వామి, ఆలయం గోసల కురపల్లి శరవరాయ స్వామి, ఆలయం తో పాటు పలు దేవాలయాల్లో భక్తులు ఉదయాన్నే చేరుకొని కేదారి గౌరీ నోముల వ్రతాన్ని ఆచరించారు. అమావాస్య నోములు నోచుకునే భక్తులు పండితుల సమక్షంలో అతనితో వైభవంగా జరుపుకున్నారు. స్థానిక మృత్యుంజయశ్వర స్వామి, ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రధానార్చకులు రాజశేఖర్ దీక్షితులు, కుమారస్వామి, మహేష్ స్వామి, సుబ్బు స్వాములు, వ్రత మహత్యం తెలిపి విశేష పూజలు నిర్వహించారు.



# పెరిగిన సిలిండర్ల ధరలు

(మొదటిపేజీ తరువాయి)

మెట్రో నగరాల్లో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల ధర శుక్రవారం పెరిగింది.కమర్షియల్ ఎల్‌పీజీ ధరలు పెరగడం ఇది వరుసగా నాలుగోసారి. సవరించిన రేటు నేటి నుంచి అమల్లోకి వస్తుంది.ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ. 62 పెరిగింది. రిటైల్ ధర రూ.1,740 నుండి రూ.1,802లకు ఎగసింది. అంతకుముందు అక్టోబర్‌లో రూ. 48.50, సెప్టెంబరులో రూ. 39, ఆగస్టులో రూ. 8.50 చొప్పున వాణిజ్య ఎల్‌పీజీ ధరలు పెరిగాయి.ఢిల్లీతో పాటు ముంబై, చెన్నై, కోల్‌కతాలో కూడా 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధర పెరిగింది. తాజా పెంపుతో రిటైల్ ధర ఇప్పుడు ముంబైలో రూ.1,754.50, చెన్నైలో రూ.1,964.50, కోల్‌కతాలో రూ.1,911.50గా ఉంది. ఎల్‌పీజీ కమర్షియల్ సిలిండర్ ధరలను చమురు మార్కెటింగ్ కంపెనీలు ప్రతినెలా సవరిస్తూ ఉంటాయి. అందులో భాగంగా తాజాగా నవంబర్ నెలకు గానూ ధరను పెంచాయి. దీని ప్రభావం కమర్షియల్ సిలిండర్లను వినియోగించే హోటళ్లు, ఇతర వాటిపై పడనుంది.

# ఎపికి రైల్వేశాఖ శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. విశాఖ – విజయవాడ జన్‌సాధారణ్ ఎక్స్‌ప్రెస్ (08567) రైలు నవంబర్ 1, 3, 4, 6, 8, 10, 11, 13 తేదీల్లో విశాఖలో ఉదయం 10 గంటలకు బయల్దేరి సాయంత్రం 4 గంటలకు విజయవాడ చేరుకోనుంది. అలాగే, విజయవాడ – విశాఖ ప్రత్యేక రైలు (08565) విజయవాడలో సాయంత్రం 6.30 గంటలకు బయల్దేరి రాత్రి 12.35 గంటలకు విశాఖ చేరుకోనుంది. ఈ రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు, గన్నవరం స్టేషన్ల మీదుగా రాకపోకలు కొనసాగించనున్నాయి.

# సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..

(మొదటిపేజీ తరువాయి)

నారా లోకేష్ చెప్పారు. అమెరికా అట్లాంటాలో శుక్రవారం ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రెడ్ బుక్ రెండు చాప్టర్లు ఓపెన్ అయ్యాయని ఆయన అన్నారు. మూడో చాప్టర్ ఓపెన్ అవ్వాలంటే ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావులు చాలా కష్టపడాలని ఆయన అన్నారు.చట్టాన్ని ఉల్లంఘించిన వారికి సినిమా చూపిస్తామన్నారు. యువగళం పాదయాత్రలో తనను ఇబ్బంది పెట్టిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కానీ, జగన్ ప్రభుత్వం వ్యవహరించిన తీరులో తాము వ్యవహరించబోమన్నారు. చట్టప్రకారంగానే తాము వ్యవహరిస్తామని చెప్పారు. రెడ్ బుక్‌కు జగన్ భయపడుతున్నార నేందుకు గుడ్ బుక్ తీసుకువస్తానని ప్రకటించడమేనని లోకేష్ అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు.

# ఎపి హైకోర్టు సంచలన వ్యాఖ్యలు..

(మొదటిపేజీ తరువాయి)

కొడుకులకు ఇస్తుంటారు.సమాజంలో ఇదే జరుగుతోంది ఇప్పుడూ. కొన్ని సందర్భాల్లో మాత్రమే ఇసున్నారు. కానీ కోర్టు మాత్రం తల్లిదండ్రులకు ఇద్దరూ సమాన మేనని పేర్కొంటుంది.ఆడపిల్లల పెళ్లిపై ఆంధ్రప్రదేశ్ కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తల్లిదండ్రుల కుటుం బంలో కుమార్తె స్థానాన్ని పెళ్లి అంతం చేయదని ఏపీ హైకోర్టు వ్యాఖ్యానించింది. కారుణ్య నియామకాలకు సంబంధించిన ఓ కేసు విచారణలో ఈ కామెంట్స్ చేసింది. పెళ్లి అయిన కూతుకురికి తన పేరెంట్స్ కుటుంబంలో సభ్యురాలు కాదనడాన్ని తప్పు బట్టింది కోర్టు. కారుణ్య నియామకాల్లో కుమా రులను, కుమార్తెలను వేర్వేరుగా పరిగణించడం సరికాదు అని పేర్కొంది. ఆడపిల్లలు పెళ్లి అయినా.. కాకున్నా జీవితాంతం పేరెంట్స్ కుటుంబంలో భాగమేనని స్పష్టం చేసింది.

# తిరుమలకు 'భక్తుల' తాకిడి

(మొదటిపేజీ తరువాయి)

సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 63,987 మంది భక్తులు దర్శించుకోగా 20,902 మంది తలనీలాలు సమర్పించు కున్నారు. భక్తులు మొక్కుల ద్వారా సమర్పించుకున్న కానుకల ద్వారా శ్రీవారికి రూ. 2.66 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం..

**అమరావతి, నవంబరు 1 (ఆంధ్రపత్రిక):** ఏపీలో మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉచిత బస్సు ప్రయాణంపై రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. దీపం పథకం మొదలుకానున్న నేపథ్యంలో మరో పథ కంపై మంత్రి గుడ్ న్యూస్ చెప్పారు. సంక్రాంతి లోపల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని వెల్లడించారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఇప్పటికే పెంచిన పింఛన్లను పంపిణీ చేస్తున్నామని.. ఇక దీపం పథకాన్ని మొదలుపెడుతున్నామని తెలిపారు. అలాగే సంక్రాంతి లోపల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం చేసే చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఉద్యోగాలు కల్పించేందుకు ఎన్నో పరిశ్రమలు తీసుకొస్తున్నామన్నారు. తల్లికి చెల్లికి న్యాయం చేయలేని జగన్.. చంద్రబాబు ప్రభుత్వంపై మాట్లాడే అర్హత లేదన్నారు. ప్రతిపక్ష హోదా కూడా లేని జగన్ ఎన్ని మాటలు చెప్పినా జనం నమ్మరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా ప్రభుత్వానికి ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉందని తెలిపారు. ప్రతిపక్ష హోదా కూడా దక్కని జగన్ ఏవేవో ఊహించుకొని మాట్లాడుతున్నారన్నారు. రెండు రోజులు ఏపీలో.. ఆరు రోజులు బెంగళూరు ప్యాలెస్‌లో ఉండే జగన్‌కు ప్రజల గురించి ఏం తెలుసు అంటూ మంత్రి బీసీ జనార్ధన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఢిల్లీలో భారీగా పెరిగిన వాయుకాలుష్యం

(మొదటిపేజీ తరువాయి)

ఢిల్లీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్ర స్థాయికి చేరుకుంది. అనేక ప్రాంతాల్లో 350 దాటేసింది. ఢిల్లీలో కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని బాణసంచా కాల్చడం నిషేధించారు. అయినప్పటికీ ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో అనేక మంది బాణాసంచా కాల్చారు. ఈ క్రమంలో ఢిల్లీతోపాటు దాని పరిసర ప్రాంతాల్లో గాలి విషపూరితంగా తయారైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం ఢిల్లీలోని ఆనంద్ విహార్‌లో నవంబర్ 1న ఉదయం 6 గంటలకు గాలి నాణ్యత 395గా ఉండటం విశేషం. ఆనంద్ విహార్, సరితా విహార్‌లలో అత్యధికంగా నమోదైంది. అలీపూర్‌లో సగటు గాలి నాణ్యత 318, అశోక్ విహార్‌లో 359, అయా నగర్‌లో 324, బవానాలో 366, టెర్మినల్ 3లో 339, పురంలో 382, ద్వారక, 371లో, నార్త్ క్యాంపస్ 340, పంజాబీ బాగ్‌లో 380 స్థాయిలో నమోదైంది. ఈ క్రమంలోనే అక్కడి ప్రాంతాల ప్రజలు కళ్ల మంట సమస్యను ఎదుర్కొన్నారు.

# ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకోసం ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్రను నోడల్ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్‌ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫిర్యాదు చేసే సదరు వ్యక్తులు నోడల్ అధికారిని సంప్రదించాల్సిందిగా ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రభుత్వ విభాగాలు, కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సొసైటీల్లోని ఉద్యోగుల అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేసే వారికి రక్షణగా ఈ ఆదేశాలు జారీ అయ్యాయి.

# తగ్గనున్న రెపో రేటు?

(మొదటిపేజీ తరువాయి)

శాతానికి పెరగగా, ప్రస్తుత త్రైమాసికంలో ఇది 4.9 శాతానికి పడిపోతుందని అంచనా వేస్తున్నారు ఆర్థికవేత్తలు. అంతేకాకుండా ఆ తర్వాతి జనవరి-మార్చి త్రైమాసికంలో ద్రవ్యోల్బణం 4.6 శాతానికి తగ్గవచ్చని అంచ నాలు వేస్తున్నారు. దీంతో ఆర్‌బీఐ రేట్లను తగ్గించేలా అర్థమవుతుంది.ద్రవ్యోల్బణం, వృద్ధి మధ్య సమతుల్యత “బాగా దెబ్బతింది” అని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. వచ్చే త్రైమా సికంలో ద్రవ్యోల్బణం తగ్గుతుందని ఆయన ఆశిస్తున్నట్లు ఓ మీడియాతో తెలిపారు. ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో, ఆర్‌బిఐ తన వైఖరిని మునుపటి నుండి అనుకూల వైఖరికి తటస్థంగా మార్చుకుంది. ఇప్పుడు, ఆర్థికవేత్తలు వృద్ధిలో కనిష్ట మందగమనాన్ని అంచనా వేస్తున్నారని, అందువల్ల రేటు తగ్గింపు అవకాశం ఉందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.అయితే, ఓ సర్వే ప్రకారం 57 మంది ఆర్థికవేత్తలలో 30 మంది మెజారిటీ తదుపరి ద్రవ్య విధాన సమావేశంలో రెపో రేటులో 25 బేసిస్ పాయింట్లను 6.25 శాతానికి తగ్గించాలని భావిస్తున్నారు. మిగిలిన వారు రేటులో ఎటువంటి మార్పును సూచించలేదు. భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా వేస్తున్నారు. అయితే, 2023-24 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి అంచనా 8.2 శాతం నుంచి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.9 శాతానికి, వచ్చే ఏడాది 6.7 శాతానికి తగ్గింది. ఆర్‌బీఐ అంచనా వేసిన 7.2, 7.1 శాతం కంటే ఇది చాలా తక్కువ.

# జీఎస్టీ వసూళ్లు..

(మొదటిపేజీ తరువాయి)

వసూలయ్యాయి.ఇందులో సీజీఎస్టీ రూపంలో రూ.33,821 కోట్లు, ఎస్‌జీఎస్టీ రూపంలో రూ.41,864 కోట్లు, ఐజీఎస్టీ రూపంలో రూ.99,111 కోట్లు సమకూరాయి. సెస్సుల రూపంలో మరో రూ.12,550 కోట్లు వచ్చాయి. గతేడాది అక్టోబర్ నెల వసూలైన రూ.1.72 లక్షల కోట్లతో పోలిస్తే జీఎస్టీ వసూళ్లలో 8.9 శాతం వృద్ధి నమోదైంది. దేశీయ లావాదేవీలు 10.6 శాతం వృద్ధితో రూ.1.42 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

# ఈదుపురంలో 'దీపం' వెలుగులు

(మొదటిపేజీ తరువాయి)



చంద్రబాబు అన్నారు. దీపం 2.0లో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈదుపురంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో సీఎం మాట్లాడారు. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలని చెప్పిన విషయం నాకు గుర్తుంది. గ్యాస్ సిలిండర్‌కు మీరు కట్టిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ అయ్యేలా చూస్తాం.. సిలిండర్‌కు డబ్బు కట్టే పనిలేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. కట్టెల పొయ్యితో మహిళలు పడిన బాధలు నాకు తెలుసు. దీపం పథకం కింద సిలిండర్ ఇచ్చి మహిళల కష్టాలు తీర్చా. డ్వాక్రా సంఘాలకు మళ్లీ పూర్వ వైభవం తెస్తాం. మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మారుస్తాం అని అన్నారు.64 లక్షల మందికి పింఛను ఇస్తున్న ప్రభుత్వం మనదేనని గుర్తు చేశారు అన్ని రాష్ట్రాల కంటే మనమే ఎక్కువ పింఛను ఇస్తున్నాం అని అన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నా పథకాలు అమలు చేస్తున్నాం. ప్రభుత్వం వద్ద డబ్బు లేదు.. ప్రజలకు అండగా ఉండాలనే మనసుంది. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు అండగా ఉన్నాం. పింఛను మొత్తాన్ని 3 నెలలకు ఒకసారి కూడా తీసుకోవచ్చన్నారు. పింఛను ఎవరు ఆపినా నిలదీయండి.. అది మీ హక్కు. పింఛను డబ్బును ఇంటి వద్దే గౌరవంగా ఇవ్వాలని ఆదేశించామని అన్నారు. ఇకపోతే అమరావతిని మళ్లీ పట్టాలపైకి ఎక్కించామని అన్నారు. అమరావతిని మళ్లీ గాడిలో పెట్టాం. కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించింది. విశాఖను ఆర్థిక రాజధాని చేస్తామన్న హామీని నిలబెట్టుకుంటామని చెప్పారు. పోలవరం కోసం రూ.990 కోట్లతో కొంత్త డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం. ఫేజ్-1 కింద కేంద్రం రూ.12,500 కోట్లు ఇచ్చిందని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు రాజీలేని పోరా టం చేశారు. వైకాపా నేతలు ప్రజాస్వామ్య హద్దులు దాటి ఇబ్బంది పెట్టారు. బాధ్యతగల ప్రజాప్రతినిధిని.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టను, రాజకీయ కక్షసాధింపులకు పోను. నాయకుడు అంటే ప్రజల మనస్సుల్లో అభిమానం ఉండాలి. సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తిని నేను అని బాబు వివరించారు. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడతామని హామీ ఇచ్చాం. ఇప్పటికే రెండు.. మూడు సమావేశాలు జరిగాయి. కేంద్రం డబ్బులు కూడా ఇచ్చింది. రెండో ఫర్నేస్‌లో ఆపరేషన్ ప్రారంభమైంది. విశాఖ రైల్వే జోన్‌కు లైన్ క్లియర్ చేశాం. రేపో.. ఎల్లుండో భూమి పూజ చేస్తాం. టెక్కలి లేదా పలాసలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తాం. మూలపేటలో 10వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు డిసెంబరు లోపు ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు చేశాం. పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. అర్హులైన అందరికీ ఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్లు ఇస్తాం' అని చంద్ర బాబు వివరించారు.ఒక్క అవకాశం అంటూ వచ్చి.. జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ధ్వజమె త్తారు. చంద్రబాబు ఇచ్చిన దీపం వెలుగులను వైకాపా ప్రభుత్వం ఆర్పేసిందన్నారు. ఉద్దానం సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సీఎం చంద్రబాబును కోరారు. ఉత్తరాంధ్ర యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తెచ్చి వలసలు అరికడతామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే అశోక్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇకపోతే పథకం శుక్రవారం ప్రారంభమైంది. దీపం 2.0లో భాగంగా ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలంలోని ఈదుపురంలో లబ్ధిదారులుకు ఉచిత గ్యాస్ సిలిండర్‌ను సీఎం చంద్రబాబు స్వయంగా అందజేశారు. అనంతరం లబ్ధిదారుడి వంటింట్లోకి వెళ్లి సీఎం చంద్రబాబు గ్యాస్ స్టవ్ వెలిగించి.. టీ పెట్టారు. ఆ తర్వాత ఆ టీని పౌర సరఫరాల శాఖ మంత్రి నాందెడ్ల మనోహర్, కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో కలిసి సీఎం చంద్రబాబు తాగారు. మరోవైపు సీఎం చంద్రబాబు తన నివాసానికి వచ్చి స్వయంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంలో భాగంగా సిలిండర్ అందజేయడం పట్ల లబ్ధిదారుడి కుటుం బం ఆనందం వ్యక్తం చేసింది. మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను 4 నెలలకు ఒకటి చొప్పున లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఈ పథకాన్ని ప్రారంభించారు.

# అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

- ఇస్రో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ ఇదే..
- బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు సన్నాహాలు



**న్యూఢిల్లీ, నవంబర్ 1 :** భారత అంతరిక్ష సంస్థ ఇస్రో తొలి అనలాగ్ స్పేస్ మిషన్‌ను లద్దాఖ్ లేహ్‌లో ప్రారంభించింది. హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్, ఆకా స్పేస్ స్టూడియో, లడఖ్ విశ్వవిద్యాలయం, ఐఐటీ బాంబే, లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సహకారంతో ఈ మిషన్ చేపట్టింది. మిషన్‌లో భాగంగా ఇస్రో లేహ్‌లో ఓ స్పేస్‌ను సృష్టిస్తుంది. ఇందులో మరో గ్రహంలో పరిస్థితులు ఎలా ఉంటాయో అలాగే ఉంటాయి. దాంతో భూమికి దూరంగా ఉన్న ప్రదేశాల్లోని బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఇస్రో సన్నాహాలు చేయనున్నది. ఇస్రో లేహ్‌లో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ మిషన్ ఇదే. అంతరిక్షం, ఏదైనా ఖగోళ వస్తువు తరహాలో వాతావరణం, పర్యావరణాన్ని పోలి ఉంటుంది. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా శాస్త్రవేత్తలు తీర్చిదిద్దుతుంటారు. అందులో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. రాబోయే రోజుల్లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టనున్న విషయం తెలిసిందే. ఇందులో కీలకమైన మిషన్ గగన్‌యాన్. ఇందులో మిషన్‌లో తొలిసారిగా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపబోతున్నది. ఈ పరిస్థితుల్లో అనలాగ్ మిషన్ కీలకంగా మారనున్నది. రాబోయే కాలంలో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటు ంది. లద్దాఖ్‌లోని వాతావరణ పరిస్థితులు కొంత వరకు చంద్రుడు, మార్స్ పరిస్థితులను పోలి ఉంటాయి. చల్లని, పొడి వాతావరణం, ఎక్కువ ఎత్తు ఉండడంతో ఇక్కడి నుంచి దీర్ఘకాలిక అంతరిక్ష మిషన్ల కోసం సన్నాహాలకు ఉపయుక్తంగా ఉండనున్నది. అనలాగ్ మిషన్‌లో పాల్గొనేవారంతా ఇతర గ్రహాలు, స్పేస్‌షిప్‌ల్లో ఉండే పరిస్థితులు అనుభవిస్తారు. భవిష్యత్‌లో ఇక్కడే అంతరిక్ష యాత్రకు సిద్ధం కానున్నారు. నిర్వహణ, మానసిక స్థితిని సైతం శాస్త్రవేత్తలు పర్యవేక్షించనున్నారు.

# గాజాలో 95 మంది మృతి

(మొదటిపేజీ తరువాయి)

అమలు చేస్తోందని, వైద్య సదుపాయాలు, సిబ్బందిపై దాడులకు పాల్పడుతోందని యుఎన్ ఓ నివేదికలో తెలిపింది.రెండూ యుద్ధనేరాలుగా పేర్కొంది.గురువారం రాత్రి సుమారు 10 ఫైటర్ జెట్‌లతో బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో పలువురు గాయాలపాలయ్యారు. ఇజ్రాయిల్ మారణకాండలో ఇప్పటివరకు సుమారు 43,204 మంది పాలస్తీనియన్లు మరణించగా, లక్ష మందికి పైగా గాయాలపాలయ్యారు. లెబనాన్‌పై దాడిలో సుమారు 2,867 మంది మరణించగా, 13,047 మంది గాయపడ్డారు.

### ప్రధాని మంత్రి ఆర్థిక మండలి ఛైర్మన్

# బిబేక్ దెబ్రాయ్ మృతి

### సంతాపం తెలిపిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ,నవంబర్ 1 :** ప్రముఖ ఆర్థికవేత్త, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక సలహా మండలి చైర్మన్ బిబేక్ దెబ్రాయ్ కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 69. అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 7 గంటలకు ఆయన మరణించినట్లు ఢిల్లీ ఎయిమ్స్ తెలిపింది. దెబ్రాయ్ మరణం పట్ల ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. దెబ్రాయ్.. ఆర్థిక, చరిత్ర, సంస్కృతి, రాజకీయాలు, ఆధ్యాత్మికత వంటి విభిన్న రంగాల్లో ప్రావీణ్యం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. భారత ఆర్థిక విధానాల రూపకల్పనలో ఆయన చెరగని ముద్ర వేశారన్నారు. అంతేకాకుండా ప్రజా విధానానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. పద్మశ్రీ గ్రహీత అయిన దెబ్రాయ్.. భారత ఆర్థిక విధానాలను రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించారు. దెబ్రాయ్ అనేక పుస్తకాలు, పత్రాలు, ప్రముఖ కథనాలను రచించారు. పలు వార్తాపత్రికల్లో బహుళ సంపాదకులుగానూ పనిచేశారు. మహాభారతం, భగవద్గీత, హరివంశం, వేదాలు, వాల్మీకి రామాయణం సహా శాస్త్రీయ సంస్కృతి గ్రంథాలను సంక్షిప్త రూపంలో ఆంగ్లంలోకి అనువదించారు. ఆయన కలకత్తాలోని ప్రెసిడెన్సీ కాలేజీ, పూణెలోని గోఖలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ ఎకనామిక్స్‌కి ఛాన్సలర్‌గా పనిచేశారు. నవంబర్ 2004 నుంచి డిసెంబర్ 2009 వరకు నేషనల్ మ్యానుఫ్యాక్చరింగ్ కాంపిటీటివ్ కౌన్సిల్‌లో సభ్యుడిగా ఉన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికను సిఫార్సు చేసేందుకు జార?ండ్ ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన కమిటీకి ఆయన ఛైర్మన్‌గానూ వ్యవహరించారు. అతను రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యుడు కూడా. 2014 నుంచి 2015 వరకూ భారతీయ రైల్వేలను పునర్నిర్మించడానికి రైల్వే మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన హైపవర్డ్ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించారు. 5 జనవరి 2015న ఆయన నీతీ ఆయోగ్‌లో శాశ్వత సభ్యునిగా నియమితుడయ్యారు. సెప్టెంబర్ 2017లో దెబ్రాయ్.. ప్రధానమంత్రికి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్‌గా నియమితులయ్యారు.

# ఏం ఉద్ధరించారని పాదయాత్ర

**కరీంనగర్,నవంబరు 1 (ఆంధ్రపత్రిక):** ఏం ఉద్ధరించారని పాదయాత్ర చేస్తారంటూ కెటిఆర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు చేశారు. పదేళ్ల పాలనలో ఏం ఒరగబెట్టారని నిలదీసారు. పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించగా...ఈ వార్తలపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందిస్తూ విమర్శలు గుప్పించారు. పనిలో పనిగా కాంగ్రెస్ ప్రభుత్వంపైనా మండిపడ్డారు. బండి సంజయ్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పాదయాత్ర చేస్తా అనడానికి సిగ్గు ఉండాలన్నారు. ఏం ఉద్ధరించారని పాదయాత్ర చేస్తా అంటున్నవ్ కేటీఆర్ అని ప్రశ్నించారు. 'మేం పాదయాత్ర చేస్తే దాడులు చేశారు. ముందు కేసీఆర్‌ను ఫామ్ హౌస్ నుంచి బయటకు రమ్మను. తాగి, తింటూ కేసీఆర్ ఎంజాయ్ చేస్తున్నాడు. నాయకుడు లేని నావ బీఆర్ఎస్. కేటీఆర్‌ను జనం చీధరించుకుంటున్నారు' అంటూ వ్యాఖ్యలు చేశారు.ఆరు గ్యారంటీలను అమలు చేశామని పాదయాత్ర చేసే దమ్ము కాంగ్రెస్‌కుఉందా అని కూడా ప్రశ్నించారు. రైతుభరోసా ఉందో లేదో తెల్వదని. బోనస్ ఇస్తారో లేదో చెప్పరని మండిపడ్డారు. 29 జీవోను రద్దు చేయకపోతే ఊరుకోమని హెచ్చరించారు. ఏడాది పాలనలో ఒక్క హామీ అమలు కాలేదన్నారు. కర్ణాటకలో ఉచిత బస్సు పథకం రద్దు చేస్తున్నారన్నారు. దీపావళికి ఏవో బాంబులన్నారని.. ఇప్పుడు సైలెంట్ అయ్యారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే.. స్కాములన్నీ ఏమయ్యాయో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. కాగా.. తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేయాలని మాజీ మంత్రి కేటీఆర్ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని ఆయన చెబుతున్నారు.

# గ్యారంటీల అమలుతో రాష్ట్రం దివాలే..

### మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, నవంబర్ 1 :** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు, ఏడు అంటూ ఎలాంటి గ్యారంటీలూ ప్రకటించడం లేదని స్పష్టం చేశారు. బడ్జెట్ ఆధారంగా హామీలు ప్రకటించాలని.. లేదంటే రాష్ట్రం దివాలా పరిస్థితికి చేరుతుందని వ్యాఖ్యానించారు. విలేకరులతో ఖర్గే మాట్లాడుతూ.. 'త్వరలో జరగబోయే మహారాష్ట్ర ఎన్నికల్లో 5, 6, 10, 20 ఇలా ఏ ఒక్క హామీలను ప్రకటించడం లేదు. బడ్జెట్ ఆధారంగా హామీలు ప్రకటించాలి. లేదంటే రాష్ట్రం దివాలా పరిస్థితికి చేరుతుంది. ప్రణాళికా రహిత విధానం ఆర్థిక ఇబ్బందులకు దారి తీస్తుంది. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే.. భవిష్యత్తు తరాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రోడ్లు వేసేందుకు కూడా డబ్బు లేకపోతే.. ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారు. ప్రభుత్వం విఫలమైతే భవిష్యత్తు తరానికి చెడ్డపేరు తప్ప మరొకటి మిగలదు' అంటూ ఎన్నికల హామీలపై ఖర్గే వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు పలు హామీలను ఇస్తున్న విషయం తెలిసిందే. కర్ణాటకలో ఐదు గ్యారంటీలతో, తెలంగాణలో ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చింది. అయితే, గ్యారెంటీల పేరుతో ఆకర్షించి ఓట్లు వేయించుకున్న ఆ పార్టీ ఇప్పుడు ఉచిత పథకాలను అమలు చేయలేక చేతులెత్తేస్తున్నది. కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన నెల రోజులకే ఆడంబరంగా ప్రారంభించిన ఉచిత బస్సు పథకానికి ఏడాదిన్నరకే మంగళం పాడేందుకు సిద్ధమైంది. ఈ పథకాన్ని నిలిపేసేందుకు ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టినట్లు సమాచారం. తెలంగాణలో సైతం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో హస్తం పార్టీ విఫలమవుతోందని విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ పరిణామాల దృష్ట్యా రాబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈ హామీలపై కాంగ్రెస్ పార్టీ వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది.

# శాంతిభద్రతల విషయంలో రాజీపడం

(మొదటిపేజీ తరువాయి)

ద్వారక తిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీపం పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 14 ఏళ్ల క్రితం ఐఎస్ జగన్నాథపురం ఆలయానికి వచ్చాను.. ఇక్కడ స్వయంభుగా వెలసిన లక్ష్మీనరసింహ స్వామిని ఎప్పుడు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటానని చెప్పారు. లక్ష్మీ నరసింహస్వామి 14 ఏళ్ల పరీక్ష పెట్టాడు.. గతంలో ఎదురైన ఓటమితో జీవితం అంధకారం అయ్యింది.. అలాంటి సమయంలో జనసైనికులతో పాటు ధైర్యం ఇచ్చింది లక్ష్మీనరసింహస్వామి అని పవన్ కళ్యాణ్ అన్నారు. దీపం పథకం కేవలం వంటింట్లో వెలగడానికే కాదు.. పేదల ఆకలి తీర్చడానికి అని తెలిపారు. ఐఎస్ జగన్నాథపురం ఆలయానికి రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలన్నీ పక్కాగా అమలు చేస్తాం.. హామీలు అమలు చేయకపోతే జనసైనికుల ప్రేమ ఎంత బలంగా ఉంటుందో కోపం కూడా అంతే బలంగా ఉంటుందని చెప్పారు. పదవి వచ్చాక పదింతలు ఎక్కువగా కష్టపడే వ్యక్తిని అని అన్నారు. అభిమానులు సినిమా పేర్లు జపించడం కంటే భగవన్నామస్మరణ చేస్తే ఇంకా బాగుంటుంది.. సినిమాలో ఒక సరదా మాత్రమే.. సినిమాలు ఉండాలని అన్నారు. వైసీపీ చేసిన తప్పుడు విధానాల వల్ల వ్యవస్థ పాడయింది.. వైసీపీ ఓడి 11 సీట్లు మిగిలినా వాళ్ళ నోళ్లు మూతపడటం లేదు.. వైసీపీ నేతలకు చింత చచ్చినా పులుపు చావలేదు. వైసీపీకి 11సీట్లువచ్చినా విమర్శలు మానలేదు. మూడు నెలలుగా వైసీపీ నేతలకు నోరు ఎక్కువైంది. ఇది మంచి ప్రభుత్వమే కానీ, మెత్తని ప్రభుత్వం కాదు. మీకు యుద్ధమే కావాలనుకుంటే సిద్ధమే.. కానీ అభివృద్ధికి ఉపయోగపడే యుద్ధం కావాలి. ఆడబిడ్డలకు ఆపద కలిగించినా, చాలా తీవ్రంగా పరిగణిస్తాం. నేరాలు పెరిగాయి, శిక్షలు తగ్గాయి. పోలీసులకు డిజిటల్ క్రైమ్ యాక్టు తీసుకురాబోతున్నాం' అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా చెబుతున్న భవిష్యత్తులో వైసీపీ వాళ్ల నోటి నుంచి ఇంకేమీ రాకుండా చేస్తామని పవన్ కళ్యాణ్ అన్నారు. ఇది మంచి ప్రభుత్వమే కానీ మెతక ప్రభుత్వం కాదని అన్నారు. వైసీపీ వాళ్ళకి యుద్ధమే కావాలంటే యుద్ధమే ఇస్తాం.. గొడవే కావాలంటే అభివృద్ధికి పాటుపడే గొడవ ఇస్తామని పేర్కొన్నారు. ఆడపిల్లల మాన, ప్రాణాలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా చూడటమే లక్ష్యమని తెలిపారు. సోషల్ మీడియాలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని పవన్ సూచించారు. తాము ఎవరికీ అన్యాయంగా ఎదురు తిరగలేదు.. ఆడబిడ్డల గురించి, ఇంటి ఆడపడుచుల గురించి అసభ్యంగా మాట్లాడలేదని పవన్ కళ్యాణ్ అన్నారు. సనాతన ధర్మంపై పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మంపై రకరకాలుగా కొంతమంది మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ నేలపై అందరూ నివసిస్తున్నారని.. తాను అన్ని మతాలను గౌరవిస్తానని స్పష్టం చేశారు. మన సనాతన ధర్మాన్ని, హిందూ దేవాలయాలకు వెళ్లినపుడు కొన్ని విలువలు పాటించాలని సూచించారు. ఐయస్ జగన్నాథపురం లోనే మన సనాతన ధర్మం ప్రపంచానికి దిక్సూచిగా ఉండాలని దీక్ష చేపట్టానని గుర్తుచేశారు. సనాతన ధర్మం ఉంటే తప్ప.. ఈ దేశం నిలబడదని ఉద్ఘాటించారు. హైందవ ధర్మాన్ని, హిందూ ధర్మాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పడితే, సహించేది లేదని పవన్ కళ్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. సనాతన ధర్మ పరిరక్షణ విభాగాన్ని జనసేన పార్టీ తరపున ప్రారంభిస్తున్నామని తెలిపారు. 'నారసింహ వారాహి గణం' సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో ఏపీ, తెలంగాణాలో ప్రారంభిస్తున్నామని వెల్లడించారు.

## పెట్టుబడులే లక్ష్యంగా ప్రముఖులతో

# చర్చలు



### ముగిసిన లోకేశ్ అమెరికా పర్యటన

### ఎపికి తిరుగు ప్రయాణం



**అమరావతి, నవంబరు 01 (ఆంధ్రపత్రిక) :** పెట్టుబడులే లక్ష్యంగా వారం రోజుల అమెరికా పర్యటన సాగించయిన మంత్రి నారా లోకేష్ పర్యటన ముగిసింది. ఆయన తిరిగి స్వరాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కు బయలుదేరారు. ఏపీలో పెట్టుబడులే లక్ష్యంగా ఆయన పర్యటన కొనసాగింది. వారం రోజుల్లో వివిధ సంస్థల ప్రతినిధులు, సీఈవోలు, ప్రెసిడెంట్స్ వైస్ ప్రెసిడెంట్‌లతో నారా లోకేష్ భేటీ అయ్యారు. అమెరికాలో ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలను నారా లోకేష్ వివరించారు. ఇందులో భాగంగా శాన్ ఫ్రాన్సిస్కో లోని ఇండియాస్పోరా , యుఎస్ ఇండియా ప్రతినిధుల సమావేశంలో నారా లోకేష్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అలాగే గూగుల్ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించి, సంస్థ సిఈవో, వైస్ ప్రెసిడెంట్లతో ఆయన సమావేశం అయ్యారు. విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ డాటా సెంటర్ ఏర్పాటు చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు. యువతలో నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ సిటీ కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ–గవర్నెన్స్, డిజిటల్ విద్యకు ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. గ్లోబల్ టెక్ హబ్‌గా మారబోతున్న ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరారు.అలాగే సేల్స్ ఫోర్స్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లలతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. రాష్ట్రం స్టార్టప్, మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా అభివృద్ధి చెందుతోందని, ఏపీలో ఎఐ వర్సిటీ, డాటా సెంటర్లు రాబోతున్నాయని... పెట్టుబడులకు ఇదే సరైన సమయమని లోకేష్ వారికి వివరించారు. వారం రోజులుగా సంస్థల ప్రతినిధులు సీఈవోలు, వైస్ ప్రెసిడెంట్‌తో నారా లోకేష్ వరుస బేటీలు నిర్వహిస్తున్నారు. కాగా బ్రాండ్ ఏపీ రూపకల్పనకు మద్దతివ్వాలని, టెక్నాలజీ, తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులకు సహకరించాలని మంత్రి నారా లోకేశ్ ఆయా సంస్థల ప్రతినిదులను కోరారు. పెప్సికో మాజీ సీఈవో ఇంద్రానూయి, సేల్స్ ఫోర్స్ ఏఐ సీఈవో క్లారా షియాతో విడివిడిగా సమావేశమై చర్చలు జరిపారు. ఏపీలోని స్మార్ట్‌సిటీ ప్రాజెక్టుల్లో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పబ్లిక్ సేఫ్టీ, అర్బన్ ప్లానింగ్ వంటి రంగాల్లో భాగస్వామ్యం అందించే అవకాశాలను పరిశీలించాలని మంత్రి కోరారు. పర్యటనలో భాగంగా అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. 'చట్టాన్ని ఉల్లంఘించిన వారికి కచ్చితంగా సినిమా చూపిస్తాం. సందేహం లేదు.. త్వరలోనే రెడ్‌బుక్ మూడో చాప్టర్ కూడా తెరుస్తాం. యువగళం పాదయాత్రలో నన్ను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. రెడ్‌బుక్‌కు భయపడుతున్న జగన్.. గుడ్‌బుక్ తీసుకొస్తానంటున్నారు. బుక్‌లో ఏమి రాయాలో ఆయనకు అర్థం కావట్లేదు. గతంలో సోషల్‌విరీడియాలో పోస్టు పెడితే కేసులు పెట్టి లుకౌట్ నోటీసులు ఇచ్చేవారు. నోటీసులకు భయపడకుండా ఎన్ఆర్ఐలు నిలబడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తాం. రాష్ట్రానికి పెట్టుబడులు కూడా తీసుకెళ్లాలి. సంక్షేమం అంటే ఏమిటో ఎన్టీఆర్ చూపించారు. ప్రపంచంలో తెలుగువారు తలెత్తుకొని తిరిగే పరిస్థితి తీసుకొచ్చారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ఎప్పుడూ ముందుంటాం. విరీరు ఎన్ఆర్ఐలు కాదు.. ఎంఆర్ఐలు అని పిలుస్తా. ఎంఆర్ఐ అంటే 'మోస్ట్ రిలయబుల్ ఇండియన్' అని అర్థం. ఏపీలో కూటమి గెలుపు ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్క తెలుగువారిది' అని లోకేశ్ తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావు, ఎన్ఆర్ఐ తెదేపా నేత కోమటి జయరాం పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సమయంలో అభిమానులు హెలికాప్టర్ నుంచి పూలవర్షం కురిపించారు.







విజయవాడలో గురువారం దీపావళి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గ దేవాలయం నుండి తీసిన చిత్రం

ఆంధ్రపత్రిక ఫొటోలు : సిహెచ్.విజయభాస్కర్

## సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్ల

# పంపిణీ

**రూ. 600 కోట్లతో రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం..**

**ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం..**

**చింతలపూడిలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్‌తో కలిసి దీపం-2 పధకాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి**






**ఏలూరు(నూజివీడు) నవంబరు, 01: (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో రూ. 600 కోట్ల తో రహదారులపై గుంతలు పూడ్చే ప్రత్యేక కార్యక్రమం చేపట్ట నున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి చెప్పారు. శుక్రవారం రాత్రి చింతలపూడిలో దీపం–2 పథకాన్ని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్‌తో కలిసి రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారులపై పడిన గుంతలను పూడ్చే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. రోడ్ల గుంతలను పూడ్చేందుకు రూ. 600 కోట్లు కేటాయించగా కొత్తరోడ్లు నిర్మాణానికి జిల్లాకు రూ. 50 కోట్లు ప్రభుత్వం కేటాయించిందన్నారు. జనవరి తర్వాత రాష్ట్రంలో ఎక్కడైనా రోడ్లపై గుంతలు కనబడితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ఇటీవల జరిగిన క్యాబినెట్లో స్పష్టం చేశారన్నారు. రాష్ట్రంలో గతంలో ఇళ్ల మంజూరై బిల్లు చెల్లింపులు జరగని వారి విషయంలో ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుందన్నారు. ఏ పేదవాడు కూడా సొంతఇల్లు లేకుండా ఉండకూడదని, ఇళ్ల మంజూరుతోపాటు పక్కాఇళ్లు నిర్మించాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. 2014–19 మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక్కొక్క ఇంటికి 2.50 లక్షలు మంజూరు చేశారని, ఎస్సీ, ఎస్టీలకు అధనంగా రూ. 50 వేల నుండి లక్ష రూపాల యవరకు మంజూరు చేశారన్నారు. అటువంటిది గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని, చదువుకున్న యువత లక్షల్లో ఉన్నారని, పారిశ్రామిక వేత్తలకు తెలియజెప్పి అందరిని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆహ్వానిస్తూ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. తద్వారా యువతకు ఉపాధిఅవకాశాలు పెరుగుతాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం ప్రయాణం సాగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు మహిళల్లో సంతోషం కోసం దీపం–2 పధకం కింద 3 సిలిండర్లను ఉచితంగా అందించే కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇందుకోసం రూ. 2,684 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో 1.55 కోట్ల గ్యాస్ కనెక్షన్లు, 1.47 రేషన్ కార్డులు ఉన్నాయని వీరిలో అర్హులందరికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం ఈ పధకాన్ని అమలు చేస్తుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఉన్న ఎన్నో ఆర్థిక ఇబ్బందులను అధికమిస్తూ సూపర్ సిక్స్ హామీలో భాగమైన ఉచిత సిలిండర్లు అందజేస్తున్నందుకు రాష్ట్రంలోని మహిళల అందరి తరపున గౌ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు.చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన వారందరికి దీపావళి నుండి ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించే దీపం–2 పథకాన్ని ప్రారంభించిందన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. దీపం –2 పథకం కింద అర్హులైన కుటుంబాలు తమ మొదటి సిలిండరు పొందడం కోసం 31, మార్చి 2025 వరకు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. ప్రతి నెలా 1వ తేదీనే పెన్షన్లను 95 శాతం పైబడి పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అదే విధంగా ప్రజా సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా భావించి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఆర్డిఓ బి. వాణి, మాజీ ఎమ్మెల్యే గంటా మురళీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ బ్యాట్మెంటన్ విజేత

# ఏపీ ఎస్ఆర్ఎం

**– ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపిక**




**మంగళగిరి, నవంబరు 01 (ఆంధ్రపత్రిక) :** చెన్నై ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలో అక్టోబర్ 28 నుంచి 31 వరకు జరిగిన సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో ఏపీ ఎస్ఆర్ ఎం యూనివర్సిటీ జట్టు విన్నర్స్ గా నిలిచి కప్ ను చేజిక్కించుకుంది. గడచిన నాలుగేళ్లుగా ఈ కప్ ను చెన్నై ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ జట్టు కైవసం చేసుకుంటుండగా, ఈ ఏడాది ఏపీ ఎస్ఆర్ ఎం జట్టు సాధించుకుంది. ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 120 జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. ఏపీఎస్ఆర్ బ్యాడ్మింటన్ టీం కెప్టెన్ రుశేంద్ర సారధ్యంలో తుమ్మల సాయి హర్షిత్, గొల్లపల్లి సాయి మనీష్, శ్రీ మోహిత్, శ్రీ సాయి, చరణ్ గణేష్, షేక్ సుమైర్ లు అద్భుతంగా ఆడారు. వరుసగా మూడు రోజులు పాటు జరిగిన ఆరు మ్యాచ్ ల్లో తమిళనాడుకు చెందిన నిట్టే యూనివర్సిటీ, మధురై కామరాజ్ యూనివర్సిటీ, పెరియార్ యూనివర్సిటీలతో పాటు కేరళ రాష్ట్రానికి చెందిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ జట్టులపై విజయం సాధించి ఏపీఎస్ఆర్ యూనివర్సిటీ జట్టు ఫైనల్ కు చేరుకుంది గురువారం చెన్నై ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ జట్టుతో తలపడి మూడు పాయింట్ల తేడాతో విజయాన్ని సొంతం చేసుకుని విన్నర్స్‌గా నిలిచింది. అంతేకాకుండా రాజస్థాన్ రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలో పాల్గొనేందుకు అర్హత సాధించుకుంది. ఏపీఎస్ఆర్ యూనివర్సిటీ జట్టుకు స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీపతి మేనేజర్ గా వ్యవహరించారు. సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ పోటీల్లో తొలిసారి కప్పు కైవసం చేసుకున్న ఏపీ ఎస్ఆర్ ఎం జట్టును యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి సత్యనారాయణన్ వైస్ ఛాన్స్ లర్ మనోజ్ ఆరో రా, స్పోర్ట్స్ డైరెక్టర్ ధీరజ్ పెరాషర్లు అభినందించారు.

## కోరుకొండ నరసన్న ఆలయంలో

# కార్తీక అన్నదానం



**దాతల సహకారం తాత్కాలిక సేవా కమిటీ నిర్వహణ**

**అన్నవరం దేవస్థానం ఏఈఓ కొండలరావుతో కలిసి సమీక్ష**

**ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వెల్లడి**





**కోరుకొండ, నవంబరు 01 (ఆంధ్రపత్రిక) :** చారిత్రక ప్రసిద్ధిగాంచిన కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసం నెల రోజులు విశేష అన్నదాన కార్యక్రమానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం దత్తత దేవాలయంగా ఉన్న కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాస పర్వదినం నెల రోజులు ఇక్కడకు వచ్చే భక్తులకు విశేష అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని ఇందుకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నవరం దేవస్థానం ఏఈఓ కొండలరావుతో కలిసి ఎన్డీఏ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో, దాతలతో సమీక్షించారు. అన్నవరం దేవస్థానం నిర్వహణలో ఉండటంవల్ల ట్రస్ట్ బోర్డు వేసే అవకాశం లేనందువల్ల దాతల సహకారంతో ప్రాంగణంలో విశేష అన్నదాన కార్యక్రమం నిర్వహించడం కోసం తెలుగుదేశం, జనసేన, బిజెపి, గ్రామంలోని ముఖ్య పెద్దలతో తాత్కాలిక సేవా కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఇందుకోసం ఆయన కుటుంబం తరపున ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి, కుమార్తె తోట పవన్ కుమార్ ప్రత్యూష దేవి, కుమార్తె బత్తుల వందనాంబిక 3 లక్షల రూపాయలు ఈఅన్నదాన కార్యక్రమం కోసం విరాళం ఇవ్వనున్నట్టు ఈసమావేశంలో వెల్లడించారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి 50 వేల రూపాయలను, రైతు శంక రామకృష్ణ ఆయన తనయుడు రవి 50 వేల రూపాయలు విరాళంగా ప్రకటించగా, పలువురు ఎన్డీఏ నాయకులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి తరుపున ఆర్థిక విరాళాలు, అన్నదానం కోసం బియ్యం ఇచ్చేందుకు సమావేశంలో వెల్లడించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ, కార్తీకమాసంలో అన్నదానం చేస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని తెలియజేశారు. ఈఆలయంలో ఉన్నటువంటి మంచినీటి సమస్యకు సంబంధించి, శానిటేషన్ చర్యలు, పరిశుభ్రత, రక్షణ తదితర అంశాలపై చర్చించి సౌకర్యాల ఏర్పాటు కోసం, ఎమ్మెల్యే బలరామకృష్ణ, అన్నవరం దేవస్థానం ఏఈఓ కొండలరావుతో కలిసి సమీక్షించారు. భక్తుల త్రాగునీటి సమస్య పరిష్కరించడం కోసం ఐదు వాటర్ ట్యాంకులు ఏర్పాటు, చేసేందుకు దాతలు ముందుకు వచ్చారని, ఆలయ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. రాజానగరం నియోజకవర్గ ప్రజలతో పాటు కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి సేవ చేసే అదృష్టం తనకు లభించిందన్నారు. రానున్న పుష్కరాల దృష్టిలో పెట్టుకుని ఈ ఆలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేశామని తెలియజేశారు. అంతేకాకుండా కోరుకొండలో శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయం శంకుస్థాపన జరిగినప్పటికీ, పని ప్రారంభం కాకపోవడంతో, త్వరలో ఈపనులు పునః ప్రారంభించి, ఆలయ పునః నిర్మాణ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు తనకాల నాగేశ్వరరావు, గంగిశెట్టి చంటిబాబు, అడపా వీరబాబు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి, సీనియర్ నాయకులు ఏపీఆర్ చౌదరి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్, ముక్క రాంబాబు, గౌరవ అధ్యక్షులు బదిరెడ్డి దొర, అడపా శ్రీనివాస్, టీడీపీ నాయకులు, రొంగల శ్రీనివాస్ , మార్ని రాము, మళ్ళ అప్పల నరసరావు, మాజీ ఎంపీపీ బదిరెడ్డి రాజా, గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మీ సరోజా వీర గణేష్, మాజీ ఎంపీటీసీ కటకం చలం, మాజీ సర్పంచ్ తాటికొండ వెంకట రామకృష్ణ శ్రీను, శంక రవి, దాశెట్టి శ్రీను, దాశెట్టి శ్రీను, మాత ప్రభు, జనసేన, తెలుగుదేశం, బిజెపి, నాయకులు, కార్యకర్తలు దాతలు, అన్నవరం దేవస్థానం సిబ్బంది, కోరుకొండ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com